


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 63 | 15-05-2026 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00




# మిల్లర్లు "ప్రభుత్వానికి" సహకరించండి




శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

చివరి గింజ వరకు కొంటాం.. అడ్డుపడితే బ్లాక్ లిస్టే

ఉమ్మడి నల్గొండ సమీక్షలో మంత్రుల స్పష్టీకరణ

రైతులెవరూ ఆందోళన చెందొద్దు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

రైతు కోసం అదనపు గంటలు పనిచేయండి

మంత్రి కోమటిరెడ్డి

6 లో..

ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి రైతులు ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కోరారు. గురువారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ సమీక్షలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా 67శాతం దాన్యం సేకరణ పూర్తయినట్లు తెలిపారు. ఈ రబీలో దాన్యం ఎక్కువగా పండిన దృష్ట్యా అంతే కాక ధాన్యం ఒకేసారి మార్కెట్ కు రావడం వల్ల లారీలు, హమాలీ తదితర సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. అంతేకాక యాసంగి సీజన్లో గాలి దుమారం ఎక్కువగా ఉంటుందని, దానివల్ల రైతులు ఇబ్బంది పడేందుకు అవకాశం ఉందని అన్నారు. గత సీజన్లో కొన్ని దాన్యం గోదాములలో ఉండటం వల్ల ప్రస్తుత ధాన్యాన్ని నిలువ ఉంచుకునేందుకు స్థల భావం వల్ల మిల్లర్లకు ఇబ్బందిగా ఉందని, అయినప్పటికీ ఎన్ని ఇబ్బందులు వచ్చినా మిల్లర్లు కూడా రైతులను కాపాడాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో పూర్తిగా ప్రభుత్వానికి సహకరించాలని, మిల్లుల వద్ద ధాన్యాన్ని దించుకోవడం వేగవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మిల్లింగ్ చార్జీలను విడుదల చేసిందని, అంతేకాక మిల్లర్ల సమస్యలను కూడా పరిష్కరించుకునేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు.

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

## జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు

- తనకు మంచి స్నేహితుడని పొగడ్తలు
- ఇరు దేశాల మధ్య శిఖరాగ్ర సదస్సులో ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధినేత జిన్‌పింగ్ మధ్య గురువారం బీజింగ్‌లో ఉన్నత స్థాయి సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఇరు దేశాల బృందాలను ఉద్దేశించి మాట్లాడిన అధ్యక్షుడు ట్రంప్ చైనా అధినేతపై ప్రశంసలు కురిపించారు. జిన్‌పింగ్‌ను కలవడం తనకు గౌరవమని, ఆయన తనకు మంచి స్నేహితుడని కొనియాడారు. ఇరు దేశాలకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని వ్యాఖ్యానించారు. 'మా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. పొరపొచ్చాలు వచ్చినప్పుడు కూడా మాట్లాడుకుని త్వరగా పరిష్కరించాము. మీరు ఒక గొప్ప నాయకుడు. ఇలా నేను మిమ్మల్ని ప్రశంసించడం కొందరికి నచ్చకపోవచ్చు. కానీ నేను ఉన్నది ఉన్నట్టు చెబుతున్నాను.

వార్త 2లో



## హైదరాబాద్‌లో మరోమారు భారీగా డ్రగ్స్ పట్టివేత

నగరంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడింది. సూరారం- కొంపల్లి హైటెన్షన్ రోడ్‌లో డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ ఎస్టీఎఫ్‌బీ అధికారులు అరెస్ట్ చేశారు. ఇన్నోవా కారులో డ్రగ్స్ తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో కారు ఆపిన అధికారులు.. తనిఖీలు చేపట్టగా డ్రగ్స్ బయటపడింది. నిందితులు నుంచి మూడు గ్రాములు ఎండీఎంఏ, 36 గ్రాముల ఓజీ కుష్, 7 గ్రాముల చరస్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

2




## ఢిల్లీలో మరో నిర్భయ ఘటన

రాజధాని ఢిల్లీ మరోమారు నిర్భయ లాంటి ఘటన చోటుచేసుకుంది. తాజాగా షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. బస్సు డ్రైవర్, కండక్టర్ తనపై అత్యాచారం చేశారని ఒక వివాహిత ఆరోపించారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. నగరంలోని రాణీబాగ్ ప్రాంతంలో సోమవారం రాత్రి ఈ దారుణం జరిగింది. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం, ఆమె మంగోల్‌పురిలోని ఒక ఫ్యాక్టరీలో పనిచేస్తున్నారు. పీతమ్‌పురాలో నివసిస్తున్నారు.

2

## ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ

### భద్రాద్రిని దర్శించుకున్న తుమ్మల



2

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దర్శించుకున్నారు. గురువారం ఉదయం ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ప్రత్యేక స్వాగతం పలికారు. శ్రీ సీతారామచంద్ర స్వామికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా తొలిసారి ఎన్టీఆర్ క్యాబినెట్‌లో ప్రమాణ స్వీకారం చేసి నేటికి నలభై ఏళ్ళు పూర్తి అయ్యాయి. 1986 మే 14 తేదీన తుమ్మల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.దర్శనానంతరం తుమ్మల మీడియాతో మాట్లాడుతూ.. శ్రీరాముడు అంటే భద్రాచలం అనేలా భక్త రామదాసు రామాలయం పునఃనిర్మాణం చేశారన్నారు.

## చివరిగింజ వరకు కొంటాం

మంత్రి ఉత్తమ్ హామీ

పొంగులేటితో కలసి పాలేరు ధాన్యం కనుగోళ్లు పరిశీలన

2





2

## మరోమారు తెరపైకి ఫార్ముూలా కేసు

కెటిఆర్ తదితరులకు ఎసిబి నోటీసులు

జూలై 31న విచారనకు రావాలని ఆదేశాలు

## బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ విచారణ

వారం రోజులకు వాయిదా వేసిన కోర్టు

బెయిల్‌పై నేడు తీర్పు ఇవ్వనున్న హైకోర్టు



2

బండి భగీరథ్ ముందస్తు బెయిల్ పిషటన్‌పై విచారణను హైకోర్టు వెకేషన్ బెంచ్ వారం రోజులకు వాయిదా వేసింది. నిందితుడు బండి సాయి భగీరథ్ తరపు న్యాయవాది హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. హైకోర్టు విచారణ వారం రోజులు వాయిదా వేసింది. భగీరథ్ దాఖలు చేసిన ముందస్తు, మధ్యంతర బెయిల్ పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో గురువారం సుదీర్ఘ విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, మధ్యంతర బెయిల్‌పై నిర్ణయాన్ని శుక్రవారానికి వాయిదా వేయగా, ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను వారం రోజుల పాటు వాయిదా వేసింది.

## కెటిఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషన్ భేటీ

కీలక అంశాలపై ఇరు నేతల చర్చలు

హైదరాబాద్,

మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుని భారతదేశంలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ కలిశారు. నందినగర్ నివాసంలో జరిగిన ఉన్నత స్థాయి భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీతో సమావేశం అయ్యారు. పరస్పర ప్రయోజనాలు, వ్యూహాత్మక అంశాలపై విస్తృతంగా చర్చించారు. తెలుగు రాష్ట్రాల్లో ఆస్ట్రేలియా పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సాంకేతిక రంగంలో పరస్పర సహకారం, విద్యారంగంలో నూతన భాగస్వామ్యాల గురించి ప్రస్తావించారు. పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న కేటీఆర్‌తో ఈ అంశంలో అనేక అంశాలపై చర్చించారు. ఐటీ, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఇన్నోవేషన్ రంగాల్లో హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న అభివృద్ధిపై మాట్లాడారు. తెలంగాణ, ఆస్ట్రేలియా మధ్య సహకారం భవిష్యత్తులో స్థానిక యువతకు



మరిన్ని అంతర్జాతీయ అవకాశాలను కల్పిస్తుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య ఉన్న దృఢమైన మైత్రిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే దిశగా తీసుకునే చర్యలపై చర్చించారు. ఆస్ట్రేలియా ప్రతినిధులతో జరిగిన ఈ భేటీపై సంతోషం వ్యక్తం చేశారు కేటీఆర్. ఈ భాగస్వామ్యం ఇరుదేశాల ఆర్థిక వ్యవస్థలకు, సాంస్కృతిక బంధాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు










## తనకు మంచి స్నేహితుడని పొగడ్తలు ఇరు దేశాల మధ్య శిఖరాగ్ర సదస్సులో ట్రంప్

బీజింగ్ అక్షరకలం ప్రతినిధి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధినేత జిన్‌పింగ్ మధ్య గురువారం బీజింగ్‌లో ఉన్నత స్థాయి సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఇరు దేశాల బృందాలను ఉద్దేశించి మాట్లాడిన అధ్యక్షుడు ట్రంప్ చైనా అధినేతపై ప్రశంసలు కురిపించారు. జిన్‌పింగ్‌ను కలవడం తనకు గౌరవమని, ఆయన తనకు మంచి స్నేహితుడని కొనియాడారు. ఇరు దేశాలకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని వ్యాఖ్యానించారు. 'మా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. పొరపొచ్చాలు వచ్చినప్పుడు కూడా మాట్లాడుకుని త్వరగా పరిష్కరించాము. మీరు ఒక గొప్ప నాయకుడు. ఇలా నేను మిమ్మల్ని ప్రశంసించడం కొందరికి నచ్చకపోవచ్చు. కానీ నేను ఉన్నది ఉన్నట్టు చెబుతున్నాను. చైనా, అమెరికాలు కలిసికట్టుగా అద్భుత భవిష్యత్తువైపు అడుగులు వేస్తున్నాయి ' అని ట్రంప్ అన్నారు. ఈ పర్యటన కోసం తాను అమెరికాకు చెందిన అత్యుత్తమ వ్యాపారవేత్తలను తీసుకొచ్చానని కూడా ట్రంప్ చెప్పారు. వారందరికీ చైనా అధినేత అంటే గౌరవమని చెప్పారు. ఇదే అతిపెద్ద శిఖరాగ్ర సమావేశమని కూడా వ్యాఖ్యానించారు. ఇక ఈ సమావేశాల ప్రారంభంలో చైనా అధినేత జిన్‌పింగ్ మాట్లాడుతూ ఇరు దేశాల మధ్య సహకారం ఉండాలని అభిలషించారు. చైనా-యూఎస్ బంధం స్థిరంగా ఉండాల్సిన ఆవశ్యకత గురించి కూడా మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచం దృష్టి తమ రెండు దేశాలపైనే ఉందని అన్నారు. గత శతాబ్దంలో చూడని మార్పులు ప్రస్తుతం జరుగుతున్నాయని చెప్పారు. అంతర్జాతీయంగా అల్లకల్లోల పరిస్థితులు ఉన్నాయని, ప్రపంచం నాలుగు రోడ్ల కూడలిలో ఉందని అభిప్రాయపడ్డారు. చైనా, యూఎస్‌లు తమ దౌత్య బంధంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాలని కూడా వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ శిఖరాగ్ర సమావేశంలో ఎన్‌విడియా సంస్థ సీఈఓ జెన్సన్ హువాంగ్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, యాపిల్ సీఈఓ టిమ్ కుక్ పాల్గొంటున్నారు. ద్వైపాక్షిక వాణిజ్యం, ఇరాన్ యుద్ధం, టెక్నాలజీతో పాటు తైవాన్ అంశంపై కూడా చర్చించేందుకు ట్రంప్ చైనాలో పర్యటిస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, ప్యాసింజర్ విమానాలను చైనాకు మరింతగా ఎగుమతి చేసేలా ఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు.

## ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ

### భద్రాద్రిని దర్శించుకున్న తుమ్మల





భద్రాద్రి కొత్తగూడెం, అక్షరకలం ప్రతినిధి

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దర్శించుకున్నారు. గురువారం ఉదయం ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ప్రత్యేక స్వాగతం పలికారు. శ్రీ సీతారామచంద్ర స్వామికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా తొలిసారి ఎన్టీఆర్ క్యాబినెట్‌లో ప్రమాణ స్వీకారం చేసి నేటికి నలభై ఏళ్ళు పూర్తి అయ్యాయి. 1986 మే 14 తేదీన తుమ్మల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దర్శనానంతరం తుమ్మల మీడియాతో మాట్లాడుతూ.. శ్రీరాముడు అంటే భద్రాచలం అనేలా భక్త రామదాసు రామాలయం పునఃనిర్మాణం చేశారన్నారు. పూజ్యులు ఎన్టీఆర్ పాలనలో భద్రాచలం రామాలయం అభివృద్ధి చేసే భాగ్యం దక్కిందని తెలిపారు. రూ.351 కోట్లతో రామాలయం పునరాభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారన్నారు. నలభై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో భద్రాద్రి రాముని ఆశీస్సులు ఎప్పుడూ ఉన్నాయన్నారు. భద్రాచలం ప్రాంతం నుంచి తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో మరోమారు భారీగా డ్రగ్స్ పట్టివేత

### డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరి పట్టివేత

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

నగరంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడింది. సూరారం- కొంపల్లి హైటెన్షన్ రోడ్‌లో డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ ఎస్టీఎఫ్‌బీ అధికారులు అరెస్ట్ చేశారు. ఇన్నోవా కారులో డ్రగ్స్ తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో కారు ఆపిన అధికారులు.. తనిఖీలు చేపట్టగా డ్రగ్స్ బయటపడింది. నిందితులు నుంచి మూడు గ్రాములు ఎండీఎంఏ, 36 గ్రాముల ఓజీ కుష్, 7 గ్రాముల చరస్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.2.58 లక్షలు ఉంటుందని అంచనా. బడా బాబుల పిల్లలే టా÷-గ్గ÷ట్‌గా డ్రగ్స్ అమ్మకాలు జరిపి.. నిందితులు భారీగా సొమ్ము చేసుకుంటు న్నట్లు ఎస్టీఎఫ్‌బీ అధికారులు తెలిపారు. డ్రగ్స్‌ను బెంగళూరు నుంచి కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. డ్రగ్స్‌తో పాటు కారును సీజ్ చేశారు. డ్రగ్స్‌ను ఎవరి వద్ద నుంచి కొనుగోలు చేస్తున్నారు, ఎప్పటి నుంచి ఈ దందా నడిపిస్తున్నారనే దానిపై పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుల వెనక పెద్ద ముఠా ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## ఢిల్లీలో మరో నిర్భయ ఘటన

### వివాహితపై డ్రైవర్, కండక్టర్ అత్యాచారం

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

రాజధాని ఢిల్లీ మరోమారు నిర్భయ లాంటి ఘటన చోటుచేసుకుంది. తాజాగా షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. బస్సు డ్రైవర్, కండక్టర్ తనపై అత్యాచారం చేశారని ఒక వివాహిత ఆరోపించారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. నగరంలోని రాణీబాగ్ ప్రాంతంలో సోమవారం రాత్రి ఈ దారుణం జరిగింది. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం, ఆమె మంగోల్‌పురిలోని ఒక ఫ్యాక్టరీలో పనిచేస్తున్నారు. పీతమ్‌పురాలో నివస్తున్నారు. ఆమెకు ముగ్గురు పిల్లలు. కాగా, సోమవారం రాత్రి విధులు ముగించుకున్న ఆమె తిరిగివస్తుండగా సరస్వతీ విహార్ వద్ద ఒక స్లీపర్ బస్సు వచ్చి ఆగింది. బస్సు డోర్ వద్ద నిలబడి ఉన్న వ్యక్తి మొదట బాధితురాలిని టైమ్ అడిగి ఆ తరువాత బలవంతంగా బస్సులోకి ఎక్కించాడు. ఆ తరువాత బస్సును నాంగ్లోయి ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడి నిందితులు అఘాయిత్యానికి ఒడిగట్టారు. బాధితురాలికి వైద్య పరీక్షల అనంతరం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసుకుని నిందితులను అరెస్టు చేశారు. కేసుపై దర్యాప్తు ప్రారంభించారు.

## మరోమారు తెరపైకి ఫార్ములా కేసు

### కెటిఆర్ తదితరులకు ఎసిబి నోటీసులు

### జూలై 31న విచారనకు రావాలని ఆదేశాలు

హైదరాబాద్,

తెలంగాణలో సంచలనం రేపిన ఫార్ములా-ఈ రేస్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పలువురు కీలక అధికారులకు ఏసీబీ ప్రత్యేక కోర్టు సమన్లు జారీ చేసింది. జూలై 31వ తేదీన విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాలని కోర్టు ఆదేశాలు జారీ చేయడంతో రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు జారీ చేసింది. ఆయనతో పాటు ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఏ3 హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఏ4 స్పోర్ట్స్ కన్‌స్టలెంట్ కిరణ్ మల్లేశ్వర్‌రావుకు సమన్లు జారీ అయ్యాయి. జులై 31న విచారణకు రావాలని కోర్టు ఆదేశించింది. 2023లో నిర్వహించిన ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థకు రూ.55 కోట్లు మళ్లించినట్లు ఏసీబీ అభియోగపత్రంలో పేర్కొంది. ఇప్పటికే ఈ కేసులో కేటీఆర్, అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలతో సహా ఎఫ్ఈఓ సంస్థ ప్రతినిధులను ప్రశ్నించింది. ఫార్ములా-ఈ కారు రేసు నిర్వహణలో జరిగిన అక్రమాలపై ఏసీబీ ఇప్పటికే లోతైన దర్యాప్తు జరిపి అభియోగపత్రాన్ని దాఖలు చేసింది. ఈ కేసులో ఏ1గా కేటీఆర్, ఏ2గా మాజీ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిలను ఏసీబీ పేర్కొంది. వీరితో పాటు ఏ4గా స్పోర్ట్స్ కన్‌స్టలెంట్ కిరణ్ మల్లేశ్వర్ రావు, ఏ5గా ఎఫ్ఈఓ సంస్థపై కేసులు నమోదయ్యాయి. 2023లో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా-ఈ రేసు కోసం నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థకు నిధులు మళ్లించారన్నదే ప్రధాన అభియోగం. హెచ్ఎండీఏ ఖాతా నుంచి సుమారు 55 కోట్ల రూపాయలను ఎఫ్ఈఓ సంస్థకు బదిలీ చేసినట్లు ఏసీబీ ప్రాథమికంగా గుర్తించింది.

## బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ విచారణ

### వారం రోజులకు వాయిదా వేసిన కోర్టు

### బెయిల్‌పై నేడు తీర్పు ఇవ్వనున్న హైకోర్టు

హైదరాబాద్,అక్షరకలం ప్రతినిధి

బండి భగీరథ్ ముందస్తు బెయిల్ పిషటన్‌పై విచారణను హైకోర్టు వెకేషన్ బెంచ్ వారం రోజులకు వాయిదా వేసింది. నిందితుడు బండి సాయి భగీరథ్ తరపు న్యాయవాది హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. హైకోర్టు విచారణ వారం రోజులు వాయిదా వేసింది. భగీరథ్ దాఖలు చేసిన ముందస్తు, మధ్యంతర బెయిల్ పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో గురువారం సుదీర్ఘ విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, మధ్యంతర బెయిల్‌పై నిర్ణయాన్ని శుక్రవారానికి వాయిదా వేయగా, ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను వారం రోజుల పాటు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కీలక అంశాలను లేవనెత్తారు. కరీంనగర్‌లో బాధితురాలిపై తప్పుడు కేసు నమోదు చేశారని కోర్టుకు తెలిపారు. బాధితురాలి తల్లి పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సమయంలో, కరీంనగర్ పోలీసులకు సమాచారం ఇచ్చి కేసు నమోదు చేశారని వివరించారు. నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడు కావడంతో ఈ కేసులో సాక్ష్యాధారాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని పీపీ వాదించారు. అయితే, దీనిపై స్పందించిన హైకోర్టు.. 'ప్రతిసారీ నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడని పదే పదే చెప్పాల్సిన అవసరం లేదు' అని వ్యాఖ్యానించింది. భగీరథ్ తరఫున అడ్వకేట్ కృష్ణకాంత్ తన వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో భగీరథ్‌పై 'పోక్సో' చట్టం వర్తించదని, ఇందుకు సంబంధించి పూర్తి ఆధారాలను కోర్టుకు సమర్పించామని తెలిపారు. యువతి మైనర్ అనే నెపంతో విచారణకు వెళ్లే సమయంలో భగీరథ్‌ను అరెస్ట్ చేసే అవకాశం ఉందని, అందుకే బెయిల్ పిటిషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. 'బండి సంజయ్ కుమారుడు కావడంతోనే నిరాధారంగా పోక్సో చట్టాన్ని ప్రయోగించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తూ పొలిటికల్ ట్రయల్స్ నిర్వహిస్తున్నారు. నిందితుడిని సామాన్యుడిలాగే పరిగణించి న్యాయం చేయాలి' అని ఆయన కోరారు. ఇక, తమ వాదనలు వినిపించడానికి సమయం కావాలని బాధితురాలి తరపు న్యాయవాది కోరడంతో, కోర్టు శుక్రవారం మధ్యంతర బెయిల్‌పై తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించింది. కాగా, ముందస్తు బెయిల్ రావడానికి వారం సమయం పట్టేలా ఉండటంతో, ఆ వారం లోపు అరెస్టు కాకుండా ఉండేందుకు బండి భగీరథ్ న్యాయవాది మధ్యంతర బెయిల్ కోరారు. దీనిపై నేడు కోర్టు ఇచ్చే ఆదేశాలు బండి భగీరథ్‌కు కీలకం కానున్నాయి. బండి సాయి భగీరథ్ ఇంటరిమ్ ప్రొటెక్షన్ (మధ్యంతర రక్షణ)పై విచారణను వాయిదా వేస్తున్నట్టు హైకోర్టు తెలిపింది.బాలికపై లైంగిక దాడి, ఇతర నేరారోపణల నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. బండి సాయి భగీరథ్ కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టిన పేట్ బషీరాబాద్ పోలీసులు మంగళవారం కరీంనగర్‌కు వెళ్లి, విచారణ నిమిత్తం భగీరథ్‌ను వెంట తీసుకొని బుధవారం మధ్యాహ్నం 2గంటలకు పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో హాజరుకావాలని అతడి మేనమామ వంశీకృష్ణకు నోటీసులు కూడా అందజేశారు. అయితే బుధవారం మధ్యాహ్నం విచారణకు పోలీసులు సిద్ధంగా ఉన్నా నిందితుడు మాత్రం హాజరుకాకుండా డుమ్మాకొట్టాడు. పైగా వ్యక్తిగత కారణాలతో తాను ఈ రోజు విచారణకు హాజరుకాలేక పోతున్నానని, పూర్తి ఆధారాలతో ఈ నెల 15న హాజరై పోలీసులకు సహకరిస్తానని, రెండు రోజుల గడువు ఇవ్వాలంటూ పోలీసులకు పంపిన ఈ-మెయిల్‌లో పేర్కొన్నాడు. ఇప్పుడు హైకోర్టు బెయిల్ పిటిషన్పై విచారణ వాయిదా వేయడంతో 15న విచారణకు హజరవుతాడా లేదా అన్న అనుమానం ఉంది.




## చివరిగింజ వరకు కొంటాం

### మంత్రి ఉత్తమ్ హామీ

### పొంగులేటితో కలసి పాలేరు ధాన్యం కనుగోళ్లు పరిశీలన




ఖమ్మం, అక్షరకలం ప్రతినిధి

:రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. గురువారం కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీల



విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కారింస్తోందని పేర్కొన్నారు. యాసంగిలో 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. బిహార్, పశ్చిమబెంగాల్ నుంచి ఎక్కువగా హమాలీలు తెలంగాణకు వస్తారని చెప్పుకొచ్చారు. ఇటీవలే పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు జరగడం వల్ల హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. కేవలం ధాన్యం తరలించడానికి లారీలు, డీసీఎంలు ఏర్పాటు చేయాలని అన్నిజిల్లాల కలెక్టర్‌లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు జారీచేశారు.



అక్షరకలం

# దేవాలయాలలో దొంగతనాలు చేసే అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్




**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

దేవాలయాలలో దొంగతనాలు చేసే అంతర్ రాష్ట్ర దొంగల ముఠా ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించ్చినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం సాయంత్రం కల్లూరు ఎస్సై హరిత తన సిబ్బందితో కల్లూరు శివారులో గల మధిర రోడ్డులో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా కనిపించిన 1) బోలుసు ఏసుబాబు ఏ మానికల ఏసుబాబు ,23 సం,, ఓబులపాలెం గ్రామం మైలవరం మండలం, చీ= జిల్లా =/శీ ఎర్రగుంటపాడు గ్రామం వేంసూర్ మండలం 2) చేవూరి ఆదినారాయణ 30 సం,, =/శీ కోటపాడు గ్రామం చాట్రాయి మండలం, చీ= జిల్లా 3) తుమ్మల మురళి 25 సం,, =/శీ ఎర్రగుంటపాడు గ్రామం వేంసూర్ కు చెందిన ముగ్గురు నిందుతులు రెండు ద్విచక్ర వాహనాలపై వస్తూ కల్లూరు పోలీసు వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించుండగా, వారిని వెంబడించి పట్టుకొని వారి యొక్క వెలి ముద్రలను మీాజణ డివైస్ లో చెక్ చేయగా, వారిలో ఇద్దరి వేలి ముద్రలు డేటా బేస్ లో మ్యాచ్ అయ్యాయని పేర్కొన్నారు.పోలీస్ డేటా బేస్ ప్రకారం ఇద్దరు గతంలో పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చారని తెలిసిందని, వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు రాత్రిపూట మోటార్ సైకిళ్ళ పై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు మండలాల లో తిరుగుతూ దేవాలయాలను రెక్కీ చేసి ఎవరూ లేని సమయంలో వెళ్లి ఆ దేవాలయములోని హుండీలను పగులగొట్టి అందులోని డబ్బులను ఎత్తుకుపోవడం అలాగే దారి వెంట ఉన్న కిరాణా షాపులను పగలగొట్టి అందులోని సరుకులు,డబ్బులను దొంగలిస్తామని ఒప్పుకున్నారన్నారు. గత ఆరు నెలలుగా వీరు కల్లూరు మండలం చెన్నూరు, చిన్న కోరుకొండి, తల్లాడ మండలం లోని వెంకటగిరి, మధిర మండలం లోని మల్లారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని విస్సనపేట, ఆంజనేయస్వామి దేవాలయాలలో హుండీలను పగులగొట్టి అందులోని సొత్తు ను, అలాగే చెన్నూరు లోని ఒక కిరాణాషాపు లో దొంగతనం, పెనుబల్లి లోని పోస్ట్ ఆఫీస్ లో దొంగతనం చేశారు. నిందుతుల నుండి దొంగతనం చేయడానికి ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్ళు, గడ్డపారను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. చోరి కేసుల్లో నిందుతులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన డి హరిత ఎస్సై కల్లూరు, హెడ్ కానిస్టేబుల్లు నాగేంద్ర బాబు, సత్యనారాయణ, నరసింహారావు, కల్లూరు పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు .

# బక్రీద్ పండగ శాంతి సమావేశం.

**ముఖ్య అతిథిగా హాజరైన డీ ఎస్ పి వంగా రవీందర్ రెడ్డి.**



**అక్షర కలం/ పినపాక.**

ఈనెల 27న జరిగే బక్రీద్ పండగ నేపథ్యంలో గురువారం మణుగూరు డిఎస్పి కార్యాలయంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో శాంతి సమావేశం జరిగింది.ఈ సమావేశానికి స్థానిక డిఎస్పి వంగ రవీందర్ రెడ్డి, మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ హాజరై ప్రసంగించారు.వారు మాట్లాడుతూ మణుగూరు లో ఇప్పటివరకు ప్రతి పండుగ ప్రశాంతంగా నిర్వహించు కుంటు న్నాం.అలాగే ఈనెల 27న జరిగే బక్రీద్ పండుగ ముస్లిం సోదరులు సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఎక్కడైనా గోవులు రవాణా చేస్తున్నట్లు మీ దృష్టికి వస్తే పోలీస్ కు సమాచారం అందించాలని కోరారు.అదేవిధంగా చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్ద,సోషల్ మీడియాలో హిందూ,ముస్లిం,ఘటన లో వివిధ స్పథమైన అనుబంధ విషయాలపై తప్పుడు ప్రచారం చేయవద్దని కోరారు.అలాగే ఏవిధమైన అనుమానం కలిగిన, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే మెసేజ్ లు వొచ్చిన స్థానిక పోలీస్ కు సమాచారం అందించాలని కోరారు. ఏది ఏమైనా అందరూ కలిసి మెలిసి బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరుపు కోవాలని డిఎస్పి రవీందర్ రెడ్డి ముస్లిం పెద్దలు, సోదరులను ఈ సందర్భంగా కోరారు.కమిషనర్ప్రసాద్,వెటర్నరీ డాక్టర్లు,మణుగూరు సిఐ నాగబాబు,ఈ బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు,అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి,ఎస్సై నగేష్ కుమార్ లు పాల్గొన్నారు.

# ఇల్లందు కాంగ్రెస్ పట్టణ నూతన అధ్యక్షుడుగా ఎంపికైన బోళ్ల సూర్యం.

## కాంగ్రెస్ పార్టీని, కనకన్నను నమ్ముకున్న నాయకుడికి లభించిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్ష పదవి.

**అక్షర కలం / ఇల్లెందు.**

ఇల్లందు పట్టణంలోని ఐదో వార్డుకు చెందిన బోళ్ల సూర్యం 1988లో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నాయకుడుగా ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శిగా పనిచేస్తున్న బోళ్ల సూర్యం సమర్థవంతమైన ప్రజాసేవను గుర్తించిన సిపిఐ జిల్లా అగ్ర నాయకత్వం 2006లో బోళ్ల సూర్యాన్ని ఇల్లందు సిపిఐ పట్టణ కార్యదర్శిగా ఎంపిక చేసి పట్టణ బాధ్యతలను అప్పజెప్పారు. 2006 నుండి 2014 వరకు మూడుసార్లు సిపిఐ ఇల్లందు పట్టణ కార్యదర్శిగా పనిచేసారు. ఆ తర్వాత పార్టీ పట్టణ పదవుల నుండి రిలీవై సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడుగా కొనసాగారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన బోళ్ళ సూర్యం 2018 నుండి నేటి వరకు 9 సంవత్సరాలుగా



ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు ప్రధాన అనుచరుడిగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ నేటి వరకు కొనసాగిన బోళ్ల సూర్యాన్ని అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షుడిగా ఎంపిక చేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పని చేసిన వారికి పదవులు వాటి అంతట అవే వస్తాయనే సత్యాన్ని నిరూపించారు. ఈ సందర్భంగా ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎంపికైన బోళ్ల సూర్యం మాట్లాడుతూ ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తనపై నమ్మకం ఉంచిన ఉమ్ము చేయనని కాంగ్రెస్ పట్టణ జూనియర్ సీనియర్ నాయకులను కలుపుకొని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ముందుకు వెళ్తానని సూర్యం పేర్కొన్నారు. నా ఎంపికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ అన్ని శాఖల వర్గాల వారికి, ముఖ్యంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకన్నకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

# నల్గొండ జనాభా గణన

## ప్రతి కుటుంబం భాగస్వాములు కావాలి నగర మేయర్, కలెక్టర్ విజ్ఞప్తి

**అక్షరకలం నల్గొండ**

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న జనాభా గణన గృహ జాబితా ప్రక్రియకు నగర ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని నగర మేయర్, జిల్లా కలెక్టర్ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భవిష్యత్ సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పనకు ఈ గణన అత్యంత కీలకమని వారు పేర్కొన్నారు. ?ఏప్రిల్ 26 నుండి ప్రారంభమైన వివిధ దశల అనంతరం, మే 14 నుండి జూన్ 9 వరకు ఇంటింటి ఎన్యుమరేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. ఈ సందర్భంగా నగరంలోని ప్రముఖుల నివాసాల్లో అధికారులు సర్వేను ప్రారంభించారు.మేయర్, జిల్లా కలెక్టర్, జిల్లా న్యాయమూర్తి నివాసాలలో ఎన్యుమరేటర్లు వివరాలను నమోదు చేశారు. కార్పొరేషన్ కమిషనర్ పర్యవేక్షణలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ ప్రక్రియను నిర్వహించారు. సూచనలు ఇవే ..?స్వీయ గణన





చేసిన వారు.. ఇప్పటికే ఆన్‌లైన్‌లో సెల్ఫ్ ఎన్యుమరేషన్ పూర్తి చేసిన వారు, తమకు లభించిన " హెచ్" అక్షరంతో ప్రారంభమయ్యే 11 అంకెల గుర్తింపు సంఖ్యను ఎన్యుమరేటర్లకు అందజేయాలి.స్వీయ గణన చేయని వారు.. ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్లకు తమ కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను ఎటువంటి అపోహలు లేకుండా అందించాలి. తప్పుల సవరణ.. స్వీయ గణన సమయంలో పొరపాట్లు దొర్లితే, ఇప్పుడు ఇంటికి వచ్చే అధికారుల ద్వారా వాటిని సరిచేసుకోవచ్చు.ఈ బృహత్తర కార్యక్రమం కోసం నల్గొండ కార్పొరేషన్ యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టింది.
మొత్తం 349 ఎన్యుమరేషన్ బ్లాకులు ఏర్పాటు.క్షేత్రస్థాయిలో 349 మంది ఎన్యుమరేటర్లు, పర్యవేక్షణ కోసం 57 మంది సూపర్వైజర్లు విధుల్లో ఉన్నారు.ప్రతి ఒక్కరూ ఖచ్చితమైన సమాచారాన్ని అందించి, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో తోడ్పడాలి. అధికారులకు సహకరించి ఈ జనాభా గణనను విజయవంతం చేయాలని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు. పోదెం.వీరయ్య,

**అక్షర కలం / భద్రాచలం**

తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గౌరవ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం.వీరయ్య,ఆధ్వర్యంలోపాల్వంచ మరియు కొత్తగూడెం టీజీఎఫ్‌డీసీ డివిజన్లలోఘనంగాఆవిర్భావదినోత్సవ వేడుకలునిర్వహించబడ్డాయి.
ఈ సందర్భంగా ప్రథమంగా గౌరవ స్వాగతం పలికిన డిఎం,లుమరియు సిబ్బందికార్యాలయఆవరణలోమొక్కలు నాటి



పర్యావరణ పరిరక్షణకు తమ నిబద్ధతనుచాటుతూపరస్పరం శుభాకాంక్షలుతెలియజేసారు.అనంతరం ఆవిర్భావ దినోత్సవ కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని కార్పొరేషన్ సిబ్బంది అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం బ్లడ్ డొనేషన్ క్యాంపులో పాల్గొనిసిబ్బంది అందరూఆవిర్భావదినోత్సవసందర్భంగారక్తదానంకార్యక్రమంని ర్వహించడం జరిగింది పాల్గొన్న వారందరినీ గౌరవచైర్మన్అభినందించడంజరిగింది,కార్పొరేషన్ లో ఉద్యోగం చేస్తూ రిటైర్అయినవారికీగౌరవర్ధంసన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా
చైర్మన్.పొదెం.వీరయ్య,మాట్లాడుతూ,తెలంగాణరాష్ట్రఅటవీఅభివృద్ధి కార్పొరేషన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నకార్యక్రమాలు,అంకితభావంతో పనిచేస్తున్నసిబ్బందిసమిష్టి కృషి వల్లనే సంస్థ ఈరోజులాభాలను ఆర్జిస్తూప్రజలమన్ననలుపొందుతోందని తెలిపారు.అలాగే పర్యావరణ పరిరక్షణలోకార్పొరేషన్.ముందడుగులో కొనసాగుతూ రాష్ట్ర అభివృద్ధికి విశేషంగాదోహదపడుతోందనిపేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో పాల్వంచ కొత్తగూడెం డి ఎం,లుపాల్వంచ ఎఫ్ డి ఓ,కార్పొరేషన్ డివిజన్ లలో అన్ని విభాగల సిబ్బంది,జిల్లాకాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య ని దర్శించుకున్న. తుమ్మల.నాగేశ్వరరావు,





**అక్షర కలం / భద్రాచలం**

తెలంగాణరాష్ట్రవ్యవసాయమార్కెటింగ్.చేనేతజౌళిశాఖమాత్యులు తుమ్మల.నాగేశ్వరరావు,భద్రాచలంలోనిశ్రీసీతారామచంద్రస్వామి వారినిదర్శించుకున్నారు.గురువారం నాడు స్వామి వారి దర్శనానికి వచ్చిన ఆయనకు దేవస్థానం ఈవో.దామోదర్ రావు, మరియుఅర్చకస్వాములుదేవస్థానం సాంప్రదాయంప్రకారంపూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.ముందుగా బలపీఠం వద్ద పూజలు నిర్వహించి, గర్భగుడిలో ప్రత్యేక పూజలుచేశారు. అనంతరం లక్ష్మీ తాయారు అమ్మ వారిని,ఆంజనేయస్వామినిదర్శించుకున్నారు.అర్చకస్వాములుసా ్వమివారి పట్టు వస్త్రాలు మరియు జ్ఞాపికను అందించి స్వామివారి విశిష్టతను తెలిపితీర్థప్రసాదాలుఅందించారు.స్వామివారిదర్శనంఅనంతరం ఆయన మాట్లాడుతూ భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి క్షేత్రం దక్షిణ భారతదేశానికికాకుండాప్రపంచమంతటికి శ్రీరాముడు అంటే భద్రాద్రిగా ప్రతి ఇంట్లో ప్రతి గ్రామంలో ఆయన కళ్యాణంచేసుకునేటువంటికలియుగ రాముడు శ్రీ సీతారామచంద్ర స్వామి అని అన్నారు.భద్రాద్రి రాములువారి సన్నిధిలో పొందొమ్మిది వందలఎనభై ఆరో సంవత్సరంలోఎన్టీ.రామారావు, సీఎంగా ఉన్న సమయంలో భద్రాద్రి క్షేత్రాన్నిఅభివృద్ధిచేయడంజరిగిందని అంతేకాకుండా పొందొమ్మిది వందల ఎనభైఆరోసంవత్సరంలోమేపద్నాలుగో తారీఖున మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశానని,ఏ ప్రభుత్వంలో ఉన్న భద్రాచలం పట్టణం కోసం, మన్యం ప్రాంతాల కోసం,దేవస్థానం అభివృద్ధికోసంకృషిచేశాననిఅన్నారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వంసీఎంరేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో భద్రాచలం లోని శ్రీసీతారామచంద్రస్వామిదేవాలయం పునరుద్ధరణకార్యక్రమాలుఈనెలలో ప్రారంభమవుతాయని,సుమారమూడు వందల యాభై కోట్ల రూపాయలు ఈక్షేత్రంయొక్కఅభివృద్ధికోసంఆయన చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగిందని,ఈ నెలలోనే అభివృద్ధికార్యక్రమాలుప్రారంభించడానికి ప్రణాళికలు రూపొందించడం జరిగిందని,పూర్తిగాఆగమశాస్త్రప్రకారమువేదపండితులఆలోచనకుఅనుగుణంగాఈక్షేత్రంఅభివృద్ధిజరగాలని, భద్రాద్రి పుణ్యక్షేత్రం పూర్తిస్థాయిగా అభివృద్ధి శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన అన్నారు.అలాగేభద్రాచలంశ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి పనులతో పాటు పర్ణశాల లోని శ్రీ సీతారామచంద్రస్వామిదేవాలయంలో కూడా భక్తులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేయిస్తామని, ఈ నెలలో దేవస్థానం,ఇరిగేషన్,ఆర్ అండ్ బి ముఖ్యమైన అధికారులతో ప్రత్యేకసమావేశంనిర్వహించిదేవస్థానం అభివృద్ధికి సంబంధించిన అన్ని పనులు భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలాపనులుప్రారంభించిపుష్కరాలనాటికిపూర్తికావాలనిఅలా ే గ్రప్రసాద్,పథకానికి సంబంధించిన పనులు పుష్కరాలపనులకుఆటంకంకలగకుండాచూడాలనిఅన్నారు.ఈక ార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్ల.వెంకట్రావు,రాష్ట్ర గిడ్డంగుల
సంస్థచైర్మన్.రాయల.నాగేశ్వరరావు,ఖమ్మంసోడాచైర్మన్.పువ్వాడ .దుర్గాప్రసాద్,సర్పంచ్.పూనెం.కృష్ణ,భద్రాచలంతహసిల్దార్.ధని యాల.వెంకటేశ్వర్లు,అర్చకస్వాములు తదితరులు పాల్గొన్నారు.

# 25న జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి

**కనీస వేతనం ప్రభుత్వం అమలు చేయాలి**

**విలేకరుల సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రుల మెడికల్ కాలేజీల శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్స్ కార్మికుల అసోసియేషన్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం: ఐ హెచ్ ఎఫ్ ఎం ఎస్ నుంచి ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ లోకి విలీనం చేయాలని , కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న హైదరాబాద్ రాష్ట్రవ్యాప్త కార్మికులు మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు శానిటేషన్ పేషెంట్స్ సెక్యూరిటీ మెడికల్ అండ్ హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కుర్రి సైదయ్య తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత అనేక సంవత్సరాలుగా తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్నమని కానీ సమస్య మాత్రం పరిష్కారం నేర్చుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం 26,000 అమలు చేయాలని జీతం నేరుగా ప్రభుత్వం నుంచే ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ ద్వారా చెల్లించాలని, ప్రతి కార్మికుడికి ఎంప్లాయర్ షేర్ ద్వారా ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం తాడుపాటి ఏజెన్సీ ద్వారా తాము పని చేస్తున్నామని, ఈ విధానాన్ని ఎత్తివేయాలని కోరారు. ప్రతి కార్మికుడికి నెలలో నాలుగు రోజులు సెలవు దినాలు, రెండు సిఎల్ఏలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు 10 లక్షల ప్రమాద బీమా వర్తించాలని, చనిపోయిన కార్మికుల కుటుంబానికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బెడ్ సైడ్ కాంట్రాక్టర్ విధానం తీసివేసి ,తెలంగాణ రాష్ట్రంలో డిఎంఈ, టి వివి పి కింద పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ సూపర్వైజర్స్ కు వేతనం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు .ఈనెల 25న రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న బోస్క నరేష్, రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు మాతంగి అనిల్ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్బ రామ, గొర్రె నాగరాజు, జిల్లా అధ్యక్షులు ఇసంపల్లి అంబేద్కర్, ఉపాధ్యక్షులు రాయల రమాదేవి, అడపాల అపర్ణ, బడిషా, హరీష్, ప్రధాన కార్యదర్శి కర్రీష జగదీష్, సహాయ కార్యదర్శి ఎస్.కె సైదాబీ, డి. భాను, వల్లపురమ్య , కోశాధికారి బత్తుల మమత, ఏపూరి నాగమల్లిక, ఈసీ నెంబర్లు జి. నాగేంద్ర, బి. సీతారాములు, ఎస్.కె నస్రీన్, సుసద్ర , పి. కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఎన్‌టిఎ వైఫల్యంతో విద్యార్థులకు శాపం !

కొందరు మాఫియాతో చేతులు కలపడం వల్లనే పేపర లీకేజీలు జరుగుతున్నాయి. వారిని గుర్తించాలి. కఠినంగా శిక్షించాలి. నీట్ పేపర్ దోషులకు కఠిన శిక్షలు పడితే తప్ప ఇలాంటి తప్పిదాలు పునరావృతం అవుతూనే ఉంటాయి. ఒకప్పుడు టెన్త్ లేదా ఇంటర్ పరీక్ష పేపర్లు లీక్ అయితే సంబంధిత మంత్రి రాజీనామా చేసేవారు. అంతగా నైతిక బాధ్యత వహించేవారు. కానీ నీట్ పేపర్ లీక్ కావడం లక్షల మంది విద్యార్థుల భవితవ్యాన్ని ప్రమాదంలో పడేసింది. దేశంలో వైద్య విద్య పట్టణ ప్రాంతాల్లోని ఎగువ మధ్యతరగతి, ఉన్నత వర్గాల వారికే అందుబాటులో ఉంది. సామాన్యులు వైద్య విద్య చదివించడం దాదాపు అసాధ్యమైన పరిస్థితి ఏర్పడింది. గతంలో ప్రతి రాష్ట్రం ఎంసెట్ నిర్వహించుకోవడంతో ఇలాంటి బాధలు ఉండేవి కావు. నీట్‌ను తమిళనాడు అస్సలు ఒప్పుకోలేదు.

కానీ 2017లో మోడీ ప్రభుత్వం కేంద్రీకరణ విధానాల్లో భాగంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్‌టిఎను తీసుకొచ్చి, రాష్ట్రాల పరిధిలో ఉన్న వైద్య విద్య ప్రవేశార్హత నీట్ లో భాగం చేశారు. అన్ని పరీక్షలను తన చెప్పు చేతల్లో ఉంచుకోవాలన్న మోడీ ప్రభుత్వ విధానంతో లీక్ లు, అవకతవకలు షరా మామూలుగా మారిపోయాయి. నీట్ విధానం అన్యాయమని, ఈ విధానాన్ని రద్దు చేసి, వికేంద్రీకరించాలని దక్షిణాది రాష్ట్రాలు కేరళ, తమిళనాడు, కర్ణాటక అసెంబ్లీలో తీర్మానాలు చేశాయి. దాదాపు 400 మందితో ఏర్పడిన ఎన్‌టిఎ నీట్ సహా 46 పరీక్షలను సమన్వయం చేయాల్సి ఉండటం, అందులోనూ అనర్హులు, అక్రమార్కులు భాగస్వాములు కావడం వల్ల ఇవాళ నీట్ పరీక్ష రద్దుకు కారణమయ్యింది. గతంలో నాలుగు సార్లు నీట్, ఒకసారి యుజిసి నెట్ లీక్ కావడమే ఇందుకు నిదర్శనం. 2024లో నీట్ యుజి పరీక్ష అవకతవకలపై బీహార్‌లో అరెస్టులు, సకాలంలో పేపర్ ఇవ్వక పోవడం వల్ల గ్రేస్ మార్క్ లు ఇవ్వాల్సి రావడం సహా ఎన్నో అంశాలు కలకలం రేపాయి. చర్చనీయాంశం అయ్యాయి. పూర్తి భద్రతా ప్రోటోకాల్ పాటించామని, జిపిఎస్ ట్రాక్ చేసిన వాహనాలు, ఎ.ఐ నియంత్రిత సిసి టివి, బయోమెట్రిక్, 5 జి జామర్లు వంటి చర్యలు తీసుకున్నామని ఎన్‌టిఎ చెబుతున్నా అక్రమాలు జరుగుతున్నాయంటే పేపర్ లీక్ మాఫియాను అరికట్టడంలో వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. విద్యార్థుల కలలను భగ్నం చేసే పేపర్ లీక్ లను అడ్డుకోకపోగా, కనీసం నోరుమెదపని ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉండటం సిగ్గుచేటు. పరీక్షా పే చర్చ అంటూ విద్యార్థులతో చర్చించే ప్రధానికి ఏటా జరుగుతున్న పేపర్ లీక్ లపై కనీసంగా మాట్లాడడం లేదు. అవిశ్రాంతంగా శ్రమించి ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులు మరోసారి మానసిక ఒత్తిడి, తల్లిదండ్రులపై ఆర్థిక భారం, అనిశ్చితితో శిక్ష అనుభవిస్తున్నారు. వ్యవస్థ ఇన్ని లక్షల మంది విద్యార్థుల జీవితాలతో




ఆడుకుంటుంటే మోడీ ఇప్పుడు ఎందుకు మాట్లాడరన్నదే ప్రశ్న. నిజానికి నీట్ పరీక్షను తప్పించి ఆయా రాష్ట్రాలకు మునుపటి మాదిరి ఎంసెట్ నిర్వహించుకునే వెసలుబాటు కల్పించడం మేలు. లేదా నీట్ వైఫల్యాలపై చర్యలు తీసుకోవాలి. సిబిఐ విచారణకు ఆదేశించినా అది ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది కూడా అనుమానమే. పేపర్ లీక్ పై కేంద్రప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలి. బాధ్యులకు కఠిన శిక్షలు పడేలా చేయాలి. విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడకుండా తక్షణ చర్యలు చేపట్టాలి. ఈ నెల 3వ తేదీన నిర్వహించిన నీట్ (యూజీ)–2026 పరీక్షను ఎన్‌టీఏ రద్దు చేసింది. పరీక్షను మళ్లీ నిర్వహించటం అనేక మంది విద్యార్థులకు, వారి కుటుంబాలకు ఇబ్బంది కలిగించే నిర్ణయమేనని చెప్పకతప్పదు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై సీబీఐ దర్యాప్తునకు కేంద్రం ఆదేశించింది. పరీక్ష రద్దు నేపథ్యంలో లక్షలాది మంది విద్యార్థులు మళ్లీ పరీక్ష రాయాల్సిన దుస్థితి నెలకొంది. సాధారణంగా ఈ అక్రమాలు గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోతుంటాయి. అయితే, ఈసారి ఏజెంట్లు ఒకర్ని మించి మరొకరు సొమ్ము చేసుకునే ఉద్దేశంతో విచ్చలవిడిగా పేపర్‌ను అమ్మటంతో ఈ వ్యవహారం బయటపడింది. ఇలా లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం కేవలం కేంద్ర వైఫల్యంగానే చూడాలి. వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నేషనల్ ఎలిజబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) కుంభకోణాలకు ఆలవాలంగా మారడం గర్హనీయం. ఈ నెల 3న జరిగిన నీట్ యుజి 2026 పరీక్ష ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని తేలడంతో పరీక్షను రద్దు చేసి, సిబిఐ విచారణకు జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్‌టిఎ) ఆదేశించింది. పేపర్ లీక్, పరీక్ష రద్దుతో 22 లక్షల మంది విద్యార్థులు అనవసరమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. పరీక్షలకు 42 గంటల ముందే రాజస్థాన్‌లోని సీకర్‌లో వాట్సాప్ లో అందుబాటు లోకి వచ్చిన 'అంచనా పేపర్' లో కెమిస్ట్రీ, బయాలజీ విభాగాల్లో 120 నుంచి 140 ప్రశ్నలు నీట్ పరీక్షలో వచ్చాయంటే పరీక్ష నిర్వహణలో డొల్లతనం వెల్లడవుతుంది. ఈ పేపర్‌లోని ప్రశ్నలు ప్రిపేరైన విద్యార్థులు 720 మార్కుల్లో 600 వరకు స్కోర్ చేసి ఉండవచ్చన్నది నిపుణుల మాట. ఈ నెల 1 నుండి అంచనా పేపర్ అభ్యర్థులకు చేరిందని, రూ.20 వేల నుంచి రూ.2 లక్షల వరకూ విక్రయించారని అధికారులు గుర్తించి, పలువురు నిందితులను అరెస్టు చేశారు. ఏదేమైనా ఇలాంటి విషయాల్లో కేంద్రం కఠినంగా వ్యవహరించాల్సి ఉంది.

# నారాయణపేటలో రూ.55 కోట్లతో నూతన కలెక్టరేట్..

## – కలెక్టర్ ప్రియాంక పరిశీలించి వేగవంతం చేయాలని ఆదేశాలు ;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,మే 14)

నారాయణపేట, మే 14: జిల్లా కేంద్రానికి సమీపంగా ఉన్న సింగారం మలుపు దారి వద్ద రూ.55 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న నూతన కలెక్టరేట్ భవనం జిల్లా పరిపాలనా కార్యాలకు కొత్త రంగస్థలం అవుతుంది. ఈ భవనం పూర్తయితే జిల్లా అధికారులకు ఆధునిక సౌకర్యాలు, మందిర రహిత పరిపాలనా కేంద్రంగా మారనుంది. గురువారం ఈ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక ప్రత్యేకంగా పరిశీలించారు.ప్రస్తుతం భవన సముదాయంలో ముఖ్యమైన సీలింగ్ పనులు, ఎలక్ట్రికల్ వైరింగ్, ఇతర నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. కలెక్టర్ ప్రియాంక ఆర్ అండ్ బి (రోడ్స్ అండ్ బిల్డింగ్స్)



అధికారులతో మాట్లాడి, ఇప్పటివరకు పూర్తయిన పనుల పురోగతిని తెలుసుకున్నారు. "నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలి. భవనం పూర్తయ్యే ముందు బాహ్య రోడ్లు, డ్రైనేజీ, ల్యాండ్‌స్కేపింగ్ వంటి చుట్టూ ఉన్న సౌకర్యాల పనులు వెంటనే ప్రారంభించండి" అని స్పష్టమైన సూచనలు చేశారు.జూన్ 2026లోపు అన్ని పనులు 100% పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఈ.ఈ. వెంకటరమణ, డీ.ఈ. రాములు, ఏ.ఈ.లకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఈ



భవనం జిల్లా పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతం చేస్తూ, ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు అందించేలా చేస్తుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి శాఖ అధికారులు, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు. ఈ నిర్మాణం జిల్లా అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మంత్రి ఉత్తమ్ తో కలిసి ధాన్యం కొనుగోళ్లపై పొంగులేటి సమీక్ష

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం : రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం ఖమ్మం ఐడిఓసిలో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ఆయన ఉమ్మడి జిల్లా ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ



సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రైతులకు అండగా ఉండాలనే లక్ష్యంతో మద్దతు ధరకు అదనంగా రూ. 500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తాలు, తరుగు పేరిట రైతులకు నష్టం వాటిల్లకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా కోతలు విధిస్తే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేస్తూనే, రైతులెవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. ధాన్యంతో పాటు



మొక్కజొన్నను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆయన వివరించారు. ఈ సమావేశంలో కలెక్టర్లు దివాకర టి.ఎస్, అంకిత్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, రాందాస్ నాయక్ , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రంగు రంగుల అవతారాలతో వస్తే ప్రజలు నమ్మరు!

## - పదేళ్లు రైతులను గోసపెట్టి.. ఇప్పుడు 'సోల్లు' పురాణమా?

## – నాడు సంకెళ్లు వేసిన వారు నేడు కపట ప్రేమ చూపుతున్నారు

## – ఏదులాపురం మున్సిపాలిటీ క్లస్టర్–1 ప్రజా దర్బార్ లోమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యలు

అక్షర కలం/ పాలేరు:

ఏదులాపురం : పదేళ్ల అధికార దాహంలో పేదవాడిని విస్మరించి, నాడు రైతుల చేతులకు సంకెళ్లు వేసిన వారు.. నేడు



రంగు రంగుల అవతారాలతో వస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో జరిగిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' క్లస్టర్–1 సమావేశంలో ఆయన ముఖ్యాతిథిగా పాల్గొని ప్రసంగించారు.

**– నాడు వరి వేస్తే ఉరి.. నేడు కపట కన్నీరు!**

ప్రతిపక్షాల తీరును ఎండగడుతూ.. నాడు అధికారంలో ఉండి వరి వేస్తే ఉరి అని రైతులను భయపెట్టిన దొరవారు, నేడు రైతుల కోసం పోరాడుతున్నామంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. దోసెల్లో మొక్కలు పెట్టుకుని, కుండలకు పూతలు పూస్తూ ఫోటోలకు ఫోజులిస్తే ప్రజలు మోసపోరు. మీ పదేళ్ల పాలనలో అధికారులు ఏనాడూ పేదల వద్దకు రాలేదు, కానీ ఈనాడు మేమే స్వయంగా ప్రజల గడప వద్దకు వచ్చి అప్లికేషన్లు తీసుకుంటున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.



**– విషం కక్కుతున్న విపక్షాలు..**

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు ఒంటి నిండా విషాన్ని నింపుకొని రోడ్ల వెంట విషం కక్కుతున్నాయని మంత్రి మండిపడ్డారు. మూడు నాలుగు సార్లు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా మీకు జ్ఞానం రాలేదు. కుట్రలు, కుతంత్రాలతో ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని చూస్తే మీ కన్న కలలు కలలుగానే మిగిలిపోతాయని బీఆర్ఎస్ ను ఉద్దేశించి అన్నారు. ప్రజా దీవెనలు ఉన్నంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ ఏమీ చేయలేరన్నారు. హెచ్చరించారు.

**– చేతల్లో చూపిస్తున్నాం..**

సోల్లు పురాణం చెప్పే ప్రభుత్వం మాది కాదు.. చేతల ప్రభుత్వం. ఇప్పటికే 73 వేల ఉద్యోగాలు ఇచ్చాం. నిరుద్యోగులకు త్వరలోనే మరిన్ని శుభవార్తలు చెబుతాం. గత ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను కాగితాలకే పరిమితం చేస్తే, మేము ఒక్క రూపాయి అవినీతి లేకుండా ?5 లక్షల ఆర్థిక సాయం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో వేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ , 15 వార్డుల కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# బండి భగరధన్ను వెంటనే ఫోక్సో కేసు మీద అరెస్టు చేయాలి.

## బండి సంజయ్ రాజీనామా చేయాలి.

## – సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రజాస్వామిక విలువలను, చట్టాన్ని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు. అత్యాచారాలను బహిరంగంగా సమర్థిస్తున్నారు. ధర్మం, దేశం అంటూ, మహిళలకు రక్షణ, గౌరవం అంటూ మాట్లాడే బీజేపీ నాయకులు, మంత్రులు తమ కోసం ధర్మాన్ని, దేశాన్ని, చట్టాన్ని అవహేళన చేస్తున్నారు. ధార్మిక సమావేశాలలో, హిందూ సమ్మేళనాలలో బండి సంజయ్ తన కొడుకు భగీరథ్ అరాచకాలను, అత్యాచారాలను, దౌర్జన్యాలను వెనకేసుక వస్తూ, రాజకీయ కుట్ర అంటూ, ఒక్కొక్కరి సంగతి చూస్తానంటూ రెచ్చగొడుతూ, విద్వేషం చిమ్ముతున్నారు. ధర్మరక్షణ, సనాతన ధర్మం, మహిళలకు గౌరవం అని మాట్లాడే బీజేపీ పరివారం ఈ విషయంపై నోరుమెదపకుండా, పరోక్షంగా అత్యాచారాలను సమర్థిస్తున్నారు.పోలీస్ అధికారులు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ మైనర్ బాలిక అత్యాచారాలను కప్పిపుచ్చడానికి, నీరుకార్చడానికి శత విధాలా ప్రయత్నం చేస్తున్నది. బాధితురాలి మీద, కుటుంబం మీదనే 308 / సెక్షన్ 168 కింద తీవ్రమైన కేసు అన్యాయంగా కరీంనగర్ పోలీస్ స్టేషన్లో నమోదు చేశారు. బాధితురాలు అఘోరిస్తూ, విలపిస్తున్నా– బండి భగీరథ??ప తగిన కేసు నమోదు చేయకుండా విచారణ పేరుతో సాగదీస్తున్నారు.బండి భగీరథ్ను అరెస్టు చేయకుండా తమ అధికార రాజకీయాల పట్ల, అమాత్యుల పట్ల ప్రేమను, లొంగుబాటును ప్రదర్శిస్తున్నారు. ఇది చట్టాన్ని రక్షించాల్సిన వారు, చట్టాన్ని అధికారంలోని వారి చుట్టంగా మార్చారు.వెంటనే బండి భగీరథ్ను అరెస్టు చేయాలి. ఫోకోస కేసు నమోదు చేయాలి. అతని ఇతర అరాచకాలు, దౌర్జన్యాలు, అత్యాచారాలపై విచారించి, కేసు నమోదు చేయాలి. చట్టాన్ని రక్షించాల్సిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కొడుకు అరాచకాలను, అత్యాచారాలను వెనకేసుక రావడం భారత రాజ్యాంగ చట్టం ప్రకారం ప్రమాణం చేసిన దానికే విరుద్ధం. పైగా ప్రతీకారమంటూ, విద్వేషాన్ని రెచ్చగొట్టడం మరింత చట్ట ఉల్లంఘన. దీనికి బాధ్యత వహించి కేంద్ర హోం శాఖా సహాయ మంత్రి పదవికి రాజీనామా చేయాలి.ఈ కేసును నీరుగార్చే యత్నం చేయడం, బాధితురాలిపైనే 10 సం॥ల శిక్ష పడే, స్టేషన్ బెయిల్ రాకుండా పెట్టిన దుర్మార్గానికి పోలీసు అధికారులు, డీజీపీ నైతిక బాధ్యత వహించాలి. బాధితురాలిపై పెట్టిన కేసును విత్డ్రా చేసుకోవాలి.రేవంత్ రెడ్డి ఈ డ్రగ్ మాఫియా, అత్యాచారాల నేరస్థుల పట్ల సాచివేత వైఖరిని విడనాడాలి. కఠినంగా వ్యవహరించాలి. చట్టం ముందు అందరూ సమానులే అనే ధర్మాన్ని పాటించాలి. సామాన్యులకు ఒక న్యాయం, అమాత్యులకు మరొక పక్షపాత న్యాయం అమలు చేయడం సరికాదు.బాధితురాలికి సంఘీభావంగా, భగీరథ్ను అరెస్టు చేయాలని, బండి సంజయ్ రాజీనామా చేయాలని 14, 15 తేదీలలో అన్ని స్థాయిలలో నిరసనలు తెలియజేయాలని పార్టీ శ్రేణులను, ప్రజలను కోరుతున్నాము.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట

# భువనేశ్వర్ అరుదైన ఘనత

ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బౌలర్ భువనేశ్వర్ కుమార్ అద్భుత ప్రదర్శన చేస్తున్నాడు. ముంబైతో ఆదివారం రాత్రి జరిగిన సీజన్ 54వ మ్యాచ్‌లో భువీ అదరగొట్టాడు. తద్వారా 19 ఏళ్ల టోర్నీ చరిత్రలో కేవలం రెండోసారి మాత్రమే నమోదైన ఒక అద్భుతమైన రికార్డు తన ఖాతాలో వేసుకున్నాడు. భువీ కేవలం రికార్డు మాత్రమే కాదు, ఎన్నటికీ చెరిగిపోని ఫీట్ లిఖించుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో ఒకే సీజన్‌లో 6 సార్లు 3 వికెట్ల హాల్ సాధించిన రెండో బౌలర్‌గా ఆర్సీబీ పేసర్ భువనేశ్వర్ నిలిచాడు. అంతకుముందు ఈ ఘనతను 2021లో హర్షల్ పటేల్ మొదటిసారి సాధించాడు. అయితే హర్షల్ రికార్డును బద్దలు కొట్టే అవకాశం భువీకి ఉంది. ఎందుకంటే ఆర్సీబీ ముంబైపై తన 11వ లీగ్ మ్యాచ్ ఆడింది. జట్టు మరో 3 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అందులో భువీ కేవలం ఒక్కసారి 3 వికెట్ల హాల్ సాధిస్తే హర్షల్ పటేల్ రికార్డును బద్దలు కొట్టవచ్చు. ముంబైతో జరిగిన మ్యాచ్‌లో భువనేశ్వర్ కుమార్ 4 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో భువీ 4 ఓవర్లలో కేవలం 23 పరుగులు మాత్రమే ఇవ్వగా, ఎకానమీ 5.80గా ఉంది. ముంబైతో మ్యాచులో 4 వికెట్లు తీయడం ద్వారా భువీ పర్పుల్ క్యాప్‌ను మరోసారి అందుకున్నాడు. భువీ ఇప్పటివరకు 11 మ్యాచ్‌లలోని 11 ఇన్నింగ్స్‌ల్లో 15.28 సగటుతో 21 వికెట్లు పడగొట్టాడు. ఇందులో అత్యుత్తమ ప్రదర్శన 4/23గా ఉంది. ఆయన ఎకానమీ 7.46గా ఉంది. భువనేశ్వర్ కుమార్ ఐపీఎల్ కెరీర్ విషయానికి వస్తే.. ఇప్పటివరకు భువీ టోర్నీలో 201 మ్యాచ్‌లు ఆడారు. ఈ మ్యాచ్‌లలోని 201 ఇన్నింగ్స్‌ల్లో బౌలింగ్‌లో 26.17 సగటుతో 219 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. అందులో అత్యుత్తమ ప్రదర్శన 5/19గా ఉంది. భువీ ఇప్పటికే 2 సార్లు 5 వికెట్ల హాల్ సాధించగా.. ఆయన ఎకానమీ 7.67గా ఉంది. భువనేశ్వర్ 2011 నుండి ఐపీఎల్‌లో ఆడుతున్నాడు. ఐపీఎల్ 2026లో భాగంగా ఆదివారం రాయ్‌పూర్‌లో జరిగిన ఉత్కంఠభరిత పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 2 వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్‌పై విజయం సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై, తెలుగు స్టార్ తిలక్ వర్మ (57) అర్ధశతకంతో నిర్ణీత ఓవర్లలో 166 పరుగులు చేసింది. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ 4 వికెట్లతో రాణించి 'పర్పుల్ క్యాప్' కైవసం చేసుకున్నాడు. అనంతరం 167 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్సీబీ ఆల్ రౌండర్ కృనాల్ పాండ్యా (73) వీరోచిత ఇన్నింగ్స్‌తో చివరి బంతికి లక్ష్యాన్ని చేరుకుంది. ముంబై బౌలర్ కార్బిన్ బాష్ 4 వికెట్లు తీసినప్పటికీ ఆర్సీబీ విజయాన్ని అడ్డుకోలేకపోయాడు. ఈ గెలుపుతో 14 పాయింట్లతో ఆర్సీబీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరగా, ముంబై.. లక్నో జట్లు టోర్నీ నుండి అధికారికంగా నిష్క్రమించాయి. సోమవారం జరగనున్న తదుపరి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ తో ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనుంది.







## ఐపీఎల్ 2026 నుండి ముంబై ఔట్

ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయం సాధించింది. చివరి బంతి వరకు టెన్షన్.. టెన్షన్‌గా సాగిన ఈ మ్యాచ్‌లో ఆర్సీబీనే విక్టరీ కొట్టింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై 7 వికెట్ల నష్టానికి 166 పరుగులే చేసింది. 167 రన్స్ టార్గెట్‌ను ఆర్సీబీ చివరి బంతికి చేజ్ చేసింది. ఆర్సీబీ బ్యాటర్లలో కృనాల్ పాండ్యా హాఫ్ సెంచరీతో చెలరేగాడు. ఓ ఎండ్‌లో వికెట్లు పడినా కృనాల్ పాండ్యా అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. 46 బంతుల్లోనే 73 రన్స్ చేసి.. తిలక్ వర్మ అద్భుతమైన క్యాచ్ పట్టడంతో ఔటయ్యాడు. 2 వికెట్ల తేడాతో ఆర్సీబీ గెలుపొందింది. ఈ గెలుపుతో పాయింట్స్ టేబుల్‌లో టాప్‌కి దూసుకెళ్లింది బెంగళూరు. ఈ మ్యాచ్‌లో ఓటమితో టోర్నీ నుంచి ముంబై ఇండియన్స్ నిష్క్రమించింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA




## బన్నీతో మరోమారు జతకట్టనున్న పూజా

బుట్టబొమ్మ పూజా హెగ్డే కు అదృష్టం పట్టిందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. పూజా వరుసగా అరడజను సినిమాలు డిజాస్టర్ అందుకున్నాయి. ఈ లెక్కన పూజా హెగ్డే పేరు కూడా ఎక్కడా వినిపించ కూడదు. కానీ, అదేంటో ఈ చిన్నది వరుస ఫ్లాపులను అందుకున్నా అవకాశాలు మాత్రం కుప్పలు తెప్పలుగా వచ్చి పడుతున్నాయి. ప్రస్తుతం పూజా చేతిలో మూడు సినిమాలు ఉన్నాయి. ఇప్పటికే ఆమె నటించిన జననాయగన్ రిలీజ్ కి సిద్ధమవుతోంది. ఇది కాకుండా హిందీలో వరుణ్ ధావన్ సరసన తేరా హో జాన్ సినిమాలో పూజా నటిస్తోంది. ఇందులో అమ్మడి అందాల ఆరబోత చూసి ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. ఇక ఇప్పుడు పూజా మరో లక్కీ ఛాన్స్ ని పట్టేసిందని సమాచారం. అల్లు అర్జున్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెల్సిందే. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో బన్నీ నటిస్తోన్న రాకా శరవేగంగా షూటింగ్ జరుపుకొంటుంది. దీని తరువాత బన్నీ, మరో కోలీవుడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ డైరెక్షన్ లో ఒక సినిమా చేయనున్న విషయం తెల్సిందే. ఈ చిత్రంలో బన్నీకి జోడిగా పూజా హెగ్డే పేరును అనుకుంటున్నారట. ఇప్పటికే బన్నీతో దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురంలో లాంటి సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు ముచ్చటగా మూడోసారి ఈ జంట రొమాన్స్ చేయనున్నారు. త్వరలోనే లోకేష్ .. పూజాను అధికారికంగా సినిమాలోకి ఆహ్వానించనున్నాడట. అయితే పూజా అదృష్టం బానే ఉన్నా.. మార్కెట్ పరంగా బన్నీకి రిస్క్ అని కొందరు చెప్పుకొస్తున్నారు.

## శ్రీను వైట్లతో శర్వానంద్ మూవీ

టాలీవుడ్ హీరో శర్వానంద్ ప్రస్తుతం వరుస విజయాలతో మంచి జోష్‌లో ఉన్నారు. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలైన 'నారీ నారీ నడుమ మురారి' కుటుంబ ప్రేక్షకులను అలరించి బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. అలాగే ఇటీవల విడుదలైన మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యంలో తెరకెక్కిన 'బైకర్' కూడా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందింది. ఈ విజయాల ఊపుతో శర్వానంద్ ఇప్పుడు వరుసగా విభిన్న కథలను ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్న 'భోగి' చిత్రంలో శర్వానంద్ నటిస్తున్నారు. 1960ల నాటి నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి కథానాయికలుగా కనిపించనున్నారు. ఈ సినిమా చిత్రీకరణ వేగంగా కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, ఇప్పుడు శర్వానంద్ తన తదుపరి చిత్రాన్ని హాస్య కథా చిత్రాల దర్శకుడు శ్రీను వైట్లతో చేయడానికి సిద్ధమైనట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో శ్రీను వైట్ల మార్క్ కామెడీకి తోడు 'కాలయానం' అనే వైవిధ్యమైన అంశాన్ని జోడిస్తున్నట్లు సమాచారం. హాస్యంతో పాటు సైన్స్ ఫిక్షన్ అంశాలు కలిస్తే ప్రేక్షకులకు కొత్త తరహా అనుభూతి కలుగుతుందని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. మొదట ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వారు ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారని సమాచారం. ఇప్పుడు ఈ చిత్రాన్ని నిర్మాత అనిల్ సుంకర తన నిర్మాణ సంస్థ ద్వారా నిర్మించబోతున్నట్లు తెలుస్తోంది. 'నారీ నారీ నడుమ మురారి' తర్వాత శర్వానంద్-అనిల్ సుంకర కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి అంచనాలు నెలకొన్నాయి. జులై 2026 నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని, వచ్చే సంక్రాంతికి చిత్రాన్ని విడుదల చేయాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు సమాచారం. ఇక హీరోయిన్ ఎంపిక విషయంలో కూడా ఆసక్తికర చర్చ సాగుతోంది. తొలుత పూజా హెగ్డే, మమితా బైజు పేర్లు వినిపించినా, తాజా సమాచారం ప్రకారం మిస్ ఇండియా రన్నరప్ మానస వారణాసిని హీరోయిన్‌గా ఎంపిక చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న ఈ తెలుగమ్మాయి, శర్వానంద్ సరసన నటించేందుకు అంగీకరించినట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే శర్వానంద్-మానస జోడీ వెండితెరపై కొత్త ఫీల్‌ను తీసుకురావడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం కథా పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే చిత్రబృందంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సమాచారం.








## భువనగిరి బాలసదన్ ను సందర్శించిన జిల్లా న్యాయమూర్తి

**వేసవిలో బాలికల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**



**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు వారి సూచనల మేరకు భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి మరియు ఇన్చార్జి కార్యదర్శి యం. ఉషశ్రీ భువనగిరి లోని బాలసదన్ ను గురువారం సందర్శించారు. బాలసదన్ లో ఉన్న బాలికలతో ముఖాముఖి జరిపి వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ వేసవి కాలంలో ఆటలు, పాటలు, డ్రాయింగ్, పెయింటింగ్, వ్యాయామం, యోగా మొదలగు అంశాలపై బాలికలకు తగు శిక్షణ ఇవ్వాలని వారి మానసిక ఉల్లాసానికి తగిన ఆటలు నేర్పించాలని, వారి ఆరోగ్యం పై తగిన శ్రద్ధ చూపే విధంగా పర్యవేక్షించాలని తగు సూచనలు చేశారు, బాలసదన్ లోని బాలికలు వేసిన డ్రాయింగ్స్ చూసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలికలు, బాలసదన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : డీఈఓ బిక్షపతి



**అక్షర కలం : చిట్యాల**

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న 'బడిబాట' కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి గురువారం చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో పర్యటించారు. గ్రామం నుండి 2.5 కిలోమీటర్ల దూరంలో ఉపాధి హామీ పనులు చేసుకుంటున్న కూలీల వద్దకు నేరుగా వెళ్లారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల మోజులో పడి వేల రూపాయల డబ్బును వృధా చేసుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. బడిఈడు పిల్లలందరినీ తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో చిన్నకాపర్తి గ్రామానికి చెందిన హెచ్ శ్రీవిద్య తమ ప్రతిభను అగ్రస్థాయిలో నిలిచి గ్రామానికి గర్వకారణంగా మారిందని ఆయన కొనియాడారు. అనంతరం ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 500 కంటే ఎక్కువ మార్కులు సాధించిన చిన్నకాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను జిల్లా విద్యాశాఖాధికారి ప్రత్యేకంగా అభినందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ఇదే పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ విద్యను ఆశ్రయించాలి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్, మండల విద్యాధికారి సైదా నాయక్, వార్డ్ మెంబర్లు దయాకర్, రాజు , ఉపాధ్యాయులు భూపాల్ రెడ్డి, బాలకృష్ణ, నాయిముద్దీన్, అశ్రఫ్ అలీ, చంద్రశేఖర్, సాయిబాబా, అశోక్ రెడ్డి, రఘు, అబ్దుల్ గఫార్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ఇంటి పెళ్లికి 'రాజ'న్న భరోసా

**నిరుపేద ముస్లిం యువతి వివాహానికి**

**లక్ష రూపాయల ఆర్థిక సాయం**

**జన్మజన్మలకు రుణపడి ఉంటాం**

**ఎమ్మెల్యే ఉదారతపై షాహీదా కుటుంబ సభ్యులు**

**అక్షరకలం చౌటుప్పల్**

తండ్రి మరణించి పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న నిరుపేద ముస్లిం యువతి వివాహానికి అండగా నిలిచారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మునుగోడు పట్టణానికి చెందిన షాహిదా భర్తను కోల్పోయి అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబాన్ని నెట్టు కొస్తుంది. ఎదిగొచ్చిన తన కూతురి వివాహం చేయడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతుండగా శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసిన వెంటనే తన కుమార్తె వివాహానికి గాను కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా 1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. హామీ మేరకు లక్ష రూపాయల చెక్కు ను మునుగోడు పట్టణ స్థానిక నాయకులు వెళ్లి పెళ్లి కూతురుకు అందించారు. నియోజకవర్గ ప్రజలకు ఏ చిన్న కష్టం వచ్చినా తన సొంత బిడ్డలుగా బావిస్తూ చేతనైన సహాయం చేస్తూ ఆదరిస్తున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ని జన్మజన్మలకు గుర్తుంచుకుంటామని అన్నారు షాహీదా కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.



# మిల్లర్లు "ప్రభుత్వానికి" సహకరించండి

**శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**చివరి గింజ వరకు కొంటాం.. అడ్డుపడితే బ్లాక్ లిస్టే**

**ఉమ్మడి నల్గొండ సమీక్షలో మంత్రుల స్పష్టీకరణ**

**రైతులెవరూ ఆందోళన చెందొద్దు**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**రైతు కోసం అదనపు గంటలు పనిచేయండి**

**మంత్రి కోమటిరెడ్డి**

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి రైతులు ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కోరారు. గురువారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదీత్య భవన్లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ సమీక్షలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా 67శాతం దాన్యం సేకరణ




పూర్తయినట్లు తెలిపారు. ఈ రబీలో దాన్యం ఎక్కువగా పండిన దృష్ట్యా అంతే కాక ధాన్యం ఒకేసారి మార్కెట్ కు రావడం వల్ల లారీలు, హమాలీ తదితర సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. అంతేకాక యాసంగి సీజన్లో గాలి దుమారం ఎక్కువగా ఉంటుందని, దానివల్ల రైతులు ఇబ్బంది పడేందుకు అవకాశం ఉందని అన్నారు. గత సీజన్లో కొన్న దాన్యం గోదాములలో ఉండటం వల్ల ప్రస్తుత ధాన్యాన్ని నిలువ ఉంచుకునేందుకు స్థల భావం వల్ల మిల్లర్లకు ఇబ్బందిగా ఉందని, అయినప్పటికీ ఎన్ని ఇబ్బందులు వచ్చినా మిల్లర్లు కూడా రైతులను కాపాడాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో పూర్తిగా ప్రభుత్వానికి సహకరించాలని, మిల్లుల వద్ద ధాన్యాన్ని దించుకోవడం వేగవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మిల్లింగ్ చార్జీలను విడుదల చేసిందని, అంతేకాక మిల్లర్ల సమస్యలను కూడా పరిష్కరించుకునేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు.

### ఇబ్బంది పెడితే బ్లాక్ లిస్టులో పెట్టండి...

రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీ ధాన్యం కొనుగోలను వేగవంతం చేసే ఉద్దేశంతో ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలను వెచ్చించి యాసంగి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని చెప్పారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో తెలంగాణలో అత్యధిక వరి ధాన్యం పండించడం రికార్డు అని తెలిపారు. దేశంలో తెలంగాణ వరి ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. 65 లక్షల ఎకరాలలో వరి విస్తీర్ణం ఉండగా, 140 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం యాసంగిలో దిగుబడి వచ్చినట్లు తెలిపారు. దాన్యం సేకరణలో రాష్ట్ర వ్యాప్తంగా 1800 మిల్లులు పాల్గొంటున్నాయని, 8575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 32 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేసి 4800 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామని, రాష్ట్రంలో 11500 వాహనాలు



ధాన్యం కొనుగోలుకు వినియోగిస్తున్నామని చెప్పారు. ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని లారీలు హమాలీల సమస్యను పరిష్కరించేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో ఉన్న అన్ని రకాల లారీలు, డీసీఎంలు వాహనాలను ఇతర పనులకు వినియోగించకుండా కేవలం ధాన్యానికి వినియోగించి పది రోజుల్లో ధాన్యం ప్రక్రియ మొత్తం పూర్తిచేసేలా చూడాలన్నారు. అలాగే హమాలీల సమస్యను కూడా అధిగమించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, స్థానికంగా కూలీలు దొరికినట్లయితే వారిని కూడా హమాలీలుగా వినియోగించుకోవాలని చెప్పారు. తెలంగాణలో రైతు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొంటుందని, అందువల్ల ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. తడిచిన ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు పంపించాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. ట్రాన్స్పోర్ట్ లారీలు ఎవరైనా ధాన్యం అన్లోడింగ్, షిఫ్టింగ్ విషయంలో ఇబ్బంది పెడితే బ్లాక్ లిస్ట్ లో ఉంచాలన్నారు. అన్ని రకాల లారీలు, వాహనాలను 10 రోజులు ధాన్యం రవాణాకు వినియోగిస్తే త్వరగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు పంపించవచ్చని ఆయన అధికారులను ఆదేశించారు.

### సమయాన్ని నిర్దేశించుకుని పూర్తి చేయాలి...

రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, షెడ్యూల్ తెగల సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఒక సమయాన్ని నిర్దేశించుకుని ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని, ధాన్యం సేకరణలో సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని, ట్రాన్స్పోర్టు వాహనాల సమస్యను పరిష్కరించేందుకు లారీ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ నుండి సహకారం తీసుకోవాలని, ఈ రబీలో పెద్ద ఎత్తున ధాన్యం పండినందున అధికంగా ఇబ్బందులు ఉన్న దృష్ట్యా కొనుగోలులో జాప్యం జరిగినట్లు తెలిపారు.

### అప్పు తీసుకొచ్చి ధాన్యం సేకరణ చేపట్టాం...

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వమే కొంటున్నదని తెలిపారు. ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తూ ఇటు రైతులకు, అటు ప్రజలకు ఉపయోగపడుతున్నదని, రాష్ట్ర ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలను అప్పుగా తెచ్చి దాన్యం సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ధాన్యం సేకరణ త్వర త్వరగా పూర్తి అయ్యేందుకు ప్రతి మిల్లుకు ఒక అధికారిని కేటాయించాలని, ఈ నెల 25 లోగా ధాన్యం సేకరణ అన్ని కొనుగోలు కేంద్రాలలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అన్నం పెట్టే రైతన్నకు అదనంగా రెండు గంటలైనా పనిచేయాలని అధికారులతో కోరారు. నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ లు ఆయా జిల్లాల వారీగా ధాన్యం సేకరణ వివరాలను సమావేశానికి తెలియజేశారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం,పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, కోటిరెడ్డి, శంకర్ నాయక్, డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, నల్గొండ నగర కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, రైతు కమిషన్ సభ్యులు, మూడు జిల్లాల ఎస్పి లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మున్సిపల్ చైర్మన్లు, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# నల్గొండలో "ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్" తనిఖీలు



**ఆహార నాణ్యతపై అధికారుల నజర్**

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**



నగర ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు రంగంలోకి దిగారు. గురువారం నల్గొండ నగరం ప్రధాన కూడళ్లలో 'ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్' వాహనం ద్వారా శివాజీ నగర్, రాంనగర్, హైదరాబాద్ రోడ్, ఎన్జీ కళాశాల ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఎన్. శివశంకర్ రెడ్డి, టెక్నీషియన్ ఎం. వెంకటపతి, డ్రైవర్ పి. వంశీ ల ఆధ్వర్యంలో వీధి వ్యాపారులు, టీ దుకాణాలు, ఫుడ్ కార్టు, బేకరీలు, హోటళ్లలో సోదాలు నిర్వహించారు.?అధికారులు మొబైల్ ల్యాబ్ ద్వారా ఆహార పదార్థాల నాణ్యతను అక్కడికక్కడే పరీక్షించారు.?వంట నూనె నాణ్యతను టీపీసీ మీటర్ ద్వారా పరీక్షించారు. టీ పొడి, పాలు, మిరప పొడి, పసుపు, తాగునీటి నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శివ శంకర్ రెడ్డి పలు సూచనలు చేశారు. వంట నూనెలో టీపీసీ శాతం 25శాతం మించకూడదు. ఒకసారి వాడిన నూనెను పదే పదే వేడి చేయడం ఆరోగ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. తయారీ నిల్వ కేంద్రాల్లో కచ్చితమైన పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. గ్లౌజులు, హెడ్ క్యాప్స్ ధరించడం, క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవడం తప్పనిసరి.?రుకో పథకం... వాడిన వంట నూనెలను ఇతరులకు అమ్మకుండా, ఎఫ్ఎస్ఎస్ఏఐ గుర్తింపు పొందిన రుకో అగ్రిగేటర్లకే విక్రయించాలని సూచించారు. దీని ద్వారా పాత నూనెకు నగదు కూడా లభిస్తుందని తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించడంలో వ్యాపారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శివశంకర్ రెడ్డి హెచ్చరించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# తెలంగాణాకు “వరి” వన్నె... సాగులో అగ్రస్థానం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

రబీలో 140 లక్షల మెట్రిక్ టన్నుల రికార్డు దిగుబడి --- చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్న మంత్రుల బృందం

రైతుల ఖాతాల్లోకి రూ. 4,600 కోట్లు జమ

ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయితే పెరగనున్న సాగు విస్తీర్ణం

## మంత్రి కోమటిరెడ్డి

జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

దేశంలో వరి పండించడంలో తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. గురువారం నల్గొండ జిల్లా కనగల్ మండలం చెట్ల చెన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఆయన తనిఖీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రబీ సీజన్‌లో ధాన్యం సేకరణపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టమైన గణాంకాలను విడుదల చేశారు. ? ఈ రబీలో 65 లక్షల ఎకరాల్లో 140 లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి వచ్చిందని మంత్రి తెలిపారు.? సుమారు 80 నుండి 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయనుంది.? ఇప్పటివరకు 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 4,600 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశారు. మరో 3,000 కోట్లు త్వరలోనే జమ కానున్నాయని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలు, 18.67 కోట్ల గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనంతరం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ గతంతో పోలిస్తే జిల్లాలో ఈసారి 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా పండిందని తెలిపారు. నల్గొండ జిల్లాలో 456 కేంద్రాల ద్వారా ఇప్పటికే 7.24 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. జిల్లా కలెక్టర్లకు వాహనాల వినియోగంపై పూర్తి అధికారాలు ఇచ్చామని, రవాణా ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ?ఏఎంఆర్‌పీ కాలువల లైనింగ్ కోసం 450 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని, ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయితే జిల్లాలో దిగుబడి మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, తరుగు లేదా తాలు పేరుతో మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పశ్చిమ బెంగాల్ కూలీల కొరత వల్ల ఏర్పడిన హమాలీల సమస్యను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టినట్లు మంత్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.







## పేద కుటుంబాల పాలిట వరం ఇందిరమ్మ ఇల్లు

### సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ





అక్షర కలం,(చౌటుప్పల్):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని పుట్టపాక గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు నేడు పూర్తవగా సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ చేతుల మీదుగా 8 ఇండ్లకు రిబ్బన కటింగ్ చేసి గృహప్రవేశం చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి ని ఆహ్వానించారు. గృహప్రవేశం చేసిన 8 ఎనిమిది లబ్దిదారులు,గూడ యమున శ్రీను,బయ్య సంధ్యారాణి సురేష్,వంగూరి మాధవి మల్లేష్,కౌతారపు ధనలక్ష్మి సాంబయ్య,భోగ రమాదేవి శ్రీనివాస్,చిలువేరు సద్గుణ రాములు,దొంతగోని వసంత భగవంత,సామల రమ్య వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తుల లక్ష్మయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరంటోతు శ్రీను నాయక్,మాజీ సర్పంచ్ సామల భాస్కర్,హౌసింగ్ ఏఈ సాయి,గ్రామ కార్యదర్శి మెరుగు సత్యం,బిక్షపతి నాయక్,మందుగుల బాలకృష్ణ,నోముల మాధవరెడ్డి,గంజి కృష్ణయ్య,కానుగుల యాదయ్య,గజం రమేష్,చిలుకూరి రేణుక,సైదులు,గజం సత్యనారాయణ,నడికుడి లింగయ్య,దేప ప్రతాప్ రెడ్డి,ఆందోజు సత్తయ్య,చారీ,దేప దామోదర్ రెడ్డి,నెల్లికంటి వెంకటేష్,పెంబల్ల కృష్ణ,కొత్త విజయ్ కుమార్,పిట్ట భాస్కర్,జోకు స్వామి,గజం శ్రీకాంత్,గూడ యాదగిరి,మిర్యాల రాములు,దామర్ల వాసు,చిటిప్రోలు రమేష్,గంజి కోటి,గూడ పవన్,కౌతారపు కోటి,కాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నాణ్యత ముఖ్యం: ఎమ్మెల్యే బాలు నాయక్



అక్షరకలం దేవరకొండ:

పట్టణాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పనుల నాణ్యతలో లోపాలు ఉంటే చర్యలు తప్పవని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హెచ్చరించారు. గురువారం పట్టణంలోని 3వ వార్డులో చిం167 నుండి గాజీనగర్ వరకు రాష్ట్రాభివృద్ధి నిధులు రూ. 1.20 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటిమందిని కోటీశ్వరులను చూడటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం పట్టణంలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వద్దు: ఎమ్మెల్యే బాలు నాయక్

అక్షరకలం దేవరకొండ



యాసంగి ధాన్యం కొనుగోళ్లను మిషన్ మోడ్‌లో చేపట్టాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికారులను కోరారు. గురువారం నల్గొండలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి నిర్వహించిన ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అకాల వర్షాల దృష్ట్యా కొనుగోలు కేంద్రాల వద్ద తగినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, గన్నీ బ్యాగులు మరియు రవాణా లారీల కొరత లేకుండా చూడాలని సూచించారు. రైతులకు ఇబ్బంది కలిగించేలా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రులను కోరారు. ప్రభుత్వం ప్రతి గింజను మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

## ధాన్యం కొనక పోతే రైతులకు ఉసురు తగులుతుంది: మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



అక్షరకలం దేవరకొండ

: ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనే దిక్కులేక రైతులు రోడ్డున పడుతున్నారని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం డిండి మండలం తవక్లపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వంలో ధాన్యం సేకరణ ఎంతో వేగంగా జరిగేదని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గింజ కొనే నాథుడే కరువయ్యారని మండిపడ్డారు. ప్రభుత్వం, మిల్లర్లు కలిసి తరుగు పేరిట క్వింటాల్‌కు 5 కేజీల వరకు కట్ చేస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. అధికారులు ఏసీ గదులకే పరిమితం కాకుండా కేంద్రాలను సందర్శించాలని, వెంటనే ఆంక్షలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలు అమలు చేయలేకపోతే రేవంత్ రెడ్డి వెంటనే పదవి నుంచి దిగిపోవాలని ఆయన అన్నారు.

## కల్తీని అరికట్టుటకు కఠిన చర్యలు తీసుకోవాలి

యాదాద్రి భువనగిరి అక్షర కలం



యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆహార కల్తీని అరికట్టేందుకు అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. గురువారం తన ఛాంబర్ లో ?ఆహార భద్రతపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా ఆహార పరిరక్షణ డెసిగ్నేటెడ్ ఆఫీసర్ ( డీ ఓ) పి. స్వాతి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆహార భద్రత సలహా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రజారోగ్యం, ఆహార నాణ్యత మరియు కల్తీ నివారణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.?జిల్లాలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు మరియు హాస్టళ్లలో ఆహారాన్ని వండే సిబ్బందికి (ఫుడ్ హ్యాండ్లర్స్) తక్షణమే ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వంట చేసే వారు ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యార్థులకు సురక్షితమైన ఆహారం అందుతుందని ఆయన పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పంపిణీ చేసే గుడ్లు మరియు ఇతర ముడి సరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గుడ్ల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రస్తుతం ప్రధాన సమస్యగా మారిన పాల కల్తీపై ఆహార భద్రత అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి జాయింట్ రైడ్స్ (ఉమ్మడి దాడులు) నిర్వహించి, కల్తీకి పాల్పడే వారిపై కఠినమైన కేసులు నమోదు చేయాలని సూచించారు.

## పండుగ వాతావరణంలో విద్యా వారోత్సవాలు

--సర్కారు బడుల్లోనే - నాణ్యమైన విద్య

విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ పి. మదన్ మోహన్

యాదాద్రి భువనగిరి అక్షర కలం

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాలను యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ పి. మదన్ మోహన్ బొమ్మల రామారం మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నందున విద్యార్థులను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. భువనగిరి మండలంలోని అనంతారం గ్రామ ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశానికి ( పి టీ ఎం) ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వంద శాతం హాజరు నమోదు కల్గిన విద్యార్థులను , వారి తల్లిదండ్రులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ పి.మదన్మోహన్ బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లి గ్రామంలో జరిగిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థుల కోసం,



వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఉదయం అల్పాహారాన్ని అందించడంతో పాటు, ఇంటర్మీడియట్ వరకు ఉచిత మధ్యాహ్న భోజనం అందిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖాధికారి కందుల సత్యనారాయణ, యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామ ఉన్నత పాఠశాలలో ముఖ్య అతిథిగా పాల్గొని ఉత్తమ ఫలితాలు వస్తున్న ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులను కోరారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ మెగా పీ టి ఎం లలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా సెక్టోరియల్ అధికారులు పెసరు లింగారెడ్డి, షేక్ జానీ అఫ్జన్, సీ.హెచ్.రాధ, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ధాన్యం సేకరణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరిక

### జిల్లా కలెక్టరేట్ లో సుదీర్ఘ చర్చ

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతులను ఇబ్బంది పెట్టే ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం నల్గొండ జిల్లా కలెక్టరేట్‌లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరు లక్ష్మణ్ కుమార్ లతో కలిసి ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో ఆయన ధాన్యం సేకరణపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లారీల కొరతను అధిగమించడానికి వచ్చే పది రోజుల పాటు జిల్లాలోని అన్ని రకాల ప్రైవేట్ వాహనాలను, లారీలను ధాన్యం సేకరణకు మళ్లించాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. హమాలీల కొరత ఉన్న చోట స్థానిక కూలీలను ఏర్పాటు చేయాలని, ధాన్యం సేకరణలో జాప్యం జరగకుండా చూడాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత అధికారులు రానున్న వారం రోజుల పాటు ధాన్యం సేకరణపైనే పూర్తి దృష్టి సారించాలి. రైస్ మిల్లర్లు వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లుగా అన్ లోడ్ చేసుకుంటే కొనుగోలు కేంద్రాల్లో రద్దీ తగ్గుతుందని పేర్కొన్నారు. నాగార్జునసాగర్, మిర్యాలగూడ ప్రాంతంలో సన్నధాన్యం ఎక్కువగా వస్తున్నందున అక్కడ ఏలాంటి సమస్యలు లేవని, నల్గొండ, నకిరేకల్, దేవరకొండ, తుంగతుర్తి లోని కొన్ని ప్రాంతాల నుండి ధాన్యం ఎక్కువగా వస్తున్నందున సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ అత్యవసర సేవలు మినహా మిగిలిన అన్ని శాఖల అధికారులను కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద పర్యవేక్షణకు నియమించాలని సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ దిగుబడి పెరిగిన దృష్ట్యా ఆన్లైన్‌లో రైతులు 100 బ్యాగుల వరకు బుక్ చేసుకునే వెసులుబాటు కల్పించాలని, తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. సమావేశానికి ముందు మంత్రులు నల్గొండ సమీపంలోని బాలాజీ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ బీహార్ నుండి వచ్చిన హమాలీలతో మాట్లాడి, అన్ లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామిల్, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ లు కోటి రెడ్డి నెల్లికంటి సత్యం, శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మూడు జిల్లాల ఎస్పీలు, పౌర సరఫరాలు, తదితర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## విద్యార్థిని,విద్యార్థులకు సన్మానం.. సర్పంచ్ విజయలక్ష్మి లింగస్వామి



అక్షర కలం,(చౌటుప్పల్):

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025, 26 విద్యా సంవత్సరంలో పదోవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు సన్మానం కార్యక్రమం ఏర్పాటుచేసిన పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు. ఈ కార్యక్రమంలో పాల్గొనీ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులు చదివి ఈ పాఠశాలలో 100 శాతం పదవ తరగతిలో పాస్ అవడం సంతోషకరమైన విషయం అని అన్నారు. అలాగే 500 పైన మార్కులొచ్చినటువంటి విద్యార్థులకు సన్మానించి ప్రోత్సహించడం చాలా మంచి కార్యక్రమం అన్నారు. విద్యార్థులు ఇలాగే చదువుల్లో రాణించి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. 500 పైన మార్కులు సాధించినటువంటి విద్యార్థులకు సన్మానం చేసి వారికి వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాలకు ఎలాంటి సమస్యలు ఉన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం మన ఊరు మన బడి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభించి గ్రామంలో విద్యార్థినీ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు. అనంతరం సర్పంచ్,ఉప సర్పంచ్, 3వార్డ్ సభ్యులను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం గ్రామ ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి,నారాయణపురం మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,మూడో వార్డ్ సభ్యులు సింగం బిక్షపతి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గునుగంటి రాజు గౌడ్,బద్దుల మురళి యాదవ్,మారగొని శంకర్ గౌడ్,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు,కార్యదర్శి కొండ నవీన్ గౌడ్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,తదితరులు,పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి- టియుడబ్ల్యూజే(ఐజేయు)

### నాగార్జునసాగర్ లో సభ్యత్వ నమోదు



అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ

నాగార్జునసాగర్ లోని విజయ విహార్ అతిథిగృహంలో గురువారం నాడు టియుడబ్ల్యూజే (ఐజేయు)సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడుతూ జర్నలిస్టుల వృత్తి నిర్వహణ రోజురోజుకు సంక్లిష్టమవుతున్న దశలో అనేక ఆటుపోట్లను ఎదుర్కోవాల్సి వస్తుంది అని సమస్యలను పరిష్కరించేందుకు అనివార్యంగా జర్నలిస్టులందరూ సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని . జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘకాలంగా పోరాడుతూ అనేక సత్ఫలితాలను, విజయాలను సాధించిన జర్నలిస్టుల సంఘం టియుడబ్ల్యూజే (ఐజేయు) మండల స్థాయి నుండి, మున్సిపల్, డివిజన్ స్థాయి, జిల్లాస్థాయి , రాష్ట్ర శాఖలో కలుపుకొని జాతీయస్థాయిలోనే అతిపెద్ద సంఘంగా విస్తరించి గ్రామీణ ప్రాంత విలేకరుల అక్రిడేషన్ సౌకర్యం మరియు బస్సు పాసులు, ఇండ్ల మరియు ఇండ్ల స్థలాల కోసం , జర్నలిస్టుల సమస్యలను సమర్ధవంతంగా ఎదుర్కొనే దిశగా టియుడబ్ల్యూజే (ఐ జె యు) నిరంతరం విలేకరుల పక్షాన పోరాటం చేస్తుంది అని అన్నారు, గురువారం నాడు నాగార్జునసాగర్ లోని విజయ విహార్ అతిథిగృహంలో నిర్వహించిన సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పలువురు విలేకరులు హాజరై సభ్యత్వాన్ని స్వీకరించారు, ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, స్థానిక పాత్రికేయులు పాకాల నరసింహ, చెరుకుపల్లి రాజు, గోరంట్ల శివరాం ప్రసాద్, హరికృష్ణ, పాల్గొన్నారు

## నందికొండలో మెప్మా ఆధ్వర్యంలో ఉల్లాస్ ప్రోగ్రాం

అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ

నందికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో అమ్మకు అక్షరమాల (ఉల్లాస్) కార్యక్రమానికి సంబంధించి మెప్మా రిసోర్స్ పర్సన్స్, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షులకు, ఓబి మెంబర్స్ కు, ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. నందికొండ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ చదువు రాని వారికి చదువు చెప్పి చదవటం అక్షరాలు వ్రాయటం అంకెలను గుర్తించడం వంటివి నేర్పడమే ఉల్లాస్ కార్యక్రమం అని అన్నారు. నిరక్షరాసులై, సమస్యలతో బాధపడే మహిళలకు రక్షణ కల్పించడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని అన్నారు. మహిళా సాధికారత లో భాగంగా 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయసుగల మహిళలకు అక్షర జ్ఞానము అందించడం వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఈ ఉల్లాస్ కార్యక్రమంనీ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా టిఎంసి బక్కయ్య, సురేష్ మరియు రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్యుమరేటర్లకు సహకరించండి..---జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



అక్షరకలం నల్గొండ

జనగణన లో భాగంగా ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్లకు పూర్తి వివరాలను అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. 2027- జనగణనలో భాగంగా ఈ నెల 11 నుండి ప్రారంభమైన గృహ గణన సందర్భంగా గురువారం ఎన్యుమరేటర్లు జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి రాగా జిల్లా కలెక్టర్ తన పూర్తి వివరాలను ఎన్యుమరేటర్లకు అందజేశారు. జనగణనలో భాగంగా ముందుగా స్వీయ గణన పూర్తయిందని, ఈ నెల 11 నుండి గృహ గణన బ్లాక్ లిస్టింగ్ ప్రారంభం అయిందని, కాగా గురువారం తన క్యాంపు కార్యాలయానికి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు రాగా, 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలన్నింటిని సమర్పించినట్లు ఆయన తెలిపారు. జన గణనలో భాగంగా ఎన్యుమరే టర్లు ప్రతి ఇంటికి వచ్చి వివరాలను సేకరిస్తారని, అందువలన జిల్లాలోని పౌరులందరూ 33 ప్రశ్నలకు సంబంధించిన పూర్తి వివరాలను అందించి జనగణన త్వరితగతిన పూర్తయ్యేందుకు సహకారం అందించాలని కోరారు. జనగణన దేశ అభివృద్ధికి ఉపయోగపడుతుందని, వివిధ రకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర ఉన్నారు.

## ధాన్యం సేకరణపై "సర్కార్" నిర్లక్ష్యం

10 రోజుల్లో కొనకపోతే ఉద్యమం తప్పదు

బీహార్ ఎన్నికలకు.. ఇక్కడ హమాలీల కొరతకు సంబంధమేంటి.?

మంత్రుల వ్యాఖ్యలపై తుమ్మల వీరారెడ్డి ఫైర్

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

రబీ సీజన్ ప్రారంభమై 45 రోజులు గడుస్తున్నా ధాన్యం సేకరణలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అడ్లూరు లక్ష్మణ్, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రుల మాటలు విడ్డూరంగా ఉన్నాయని ఆయన మండిపడ్డారు. బీహార్‌లో ఎన్నికలు ఉన్నందున ఇక్కడ హమాలీల కొరత ఏర్పడిందని పౌరసరఫరా శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అనడం ఆశ్చర్యంగా ఉందని వీరారెడ్డి ఎద్దేవా చేశారు. అక్కడ ఎన్నికలు ఉంటే ఇక్కడ కొనుగోళ్లు ఎందుకు ఆగుతాయని ఆయన ప్రశ్నించారు. ధాన్య సేకరణపై రాష్ట్ర ప్రభుత్వానికి కనీస పర్యవేక్షణ లేదని, అందుకే ఈ గందరగోళం నెలకొందని విమర్శించారు. గత సీజన్ ధాన్యం గోదాముల్లోనే ఉండటంతో, కొత్త ధాన్యం దించుకోవడానికి వారం రోజులు పడుతుందని మిల్లర్లు చెబుతున్నారని, దీనిపై ప్రభుత్వం ముందస్తు చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు.?ప్రభుత్వం ఆర్భాటపు ప్రకటనలు మానుకోవాలి. మాటలు కోటలు దాటుతున్నా.. చేతలు మాత్రం గడప దాటడం లేదు. రైతుల కష్టాలను గాలికొదిలేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా రాబోయే 10 రోజుల్లో ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేయాలి. కొన్ని మిల్లుల వద్ద రైతుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని, తక్షణమే అక్రమ వసూళ్లను అరికట్టాలని డిమాండ్ చేశారు.? లారీల కొరతను ప్రభుత్వమే కృత్రిమంగా సృష్టిస్తోందని, తగినన్ని వాహనాలను ఏర్పాటు చేసి ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి, మంత్రులు చెప్పినట్లుగా నిర్ణీత గడువులోగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కాకపోతే, జిల్లా వ్యాప్తంగా రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని తుమ్మల వీరారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో హెచ్చరించారు.



## సింగరేణి అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

### రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

మందమర్రి, మే 14 అక్షర కలం:

సింగరేణి అభివృద్ధికి కార్మికులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఏరియాలోని కేకే 5 గనిపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రమశక్తి అవార్డ్ గ్రహీతలు ఏడుకోల పవన్ కుమార్, పుల్లూరి లక్ష్మణ్ ల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర వెలకట్ట లేనిదని కొనియాడారు. గనిపై పనిచేసే ప్రతి కార్మికుడు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, సంస్థ పురోభివృద్ధికి బాధ్యతగా కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలకు లోబడి, రాబోయే కోల్ బ్లాక్ టెండర్లలో రాష్ట్ర ప్రభుత్వం తరపున సింగరేణి సంస్థ చురుగ్గా పాల్గొంటుందని స్పష్టం చేశారు. నూతన గనులు ప్రారంభించడం ద్వారానే నిరుద్యోగులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఆర్కేపీ ఓపెన్ కాస్ట్ (ఫేజ్-2): ఆర్కేపీ ఓపెన్ కాస్ట్ ఫేజ్-2 ద్వారా సుమారు 5 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి దొరుకుతుందన్నారు. అటవీ శాఖ అనుమతులు రాగానే గని పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. అనంతరం ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, మంత్రి మార్గ దర్శకత్వంలో ఏరియాను ఉత్పత్తి, రక్షణలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. శ్రమశక్తి అవార్డు గ్రహీతలు పవన్ కుమార్, లక్ష్మణ్ లు ఇతర కార్మికులకు స్ఫూర్తిదాయకం అన్నారు. గనిలో భద్రతను పాటిస్తూనే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో కార్మికులు భాగస్వాములు కావాలన్నారు. కార్మికుల సంక్షేమానికి యాజమాన్యం కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా గని కార్మికులతో రక్షణ ప్రతిజ్ఞ చేపట్టారు. అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి ఏరియా జిఎం, గని అధికారులతో కలిసి గనిలోకి దిగి పని ప్రదేశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సతీష్ కుమార్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏఐటీయూసీ నాయకులు కంది శ్రీనివాస్, ఐఎన్టియుసి నాయకులు కాంపెల్లి సమ్మయ్య, దేవి భూమయ్య, కేకే 5 గని మేనేజర్ శంభునాథ్ పాండే, కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.







# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 14:**



2026-27 విద్యా సంవత్సరానికి గాను హైదరాబాద్ లోని బేగంపేటలో గల హైదరాబాద్ పబ్లిక్ పాఠశాలలో 1వ తరగతిలో ప్రవేశం కొరకు షెడ్యూల్ కులములకు చెందిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. జిల్లాకు 2 సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రవేశం పొందాలనుకునే అభ్యర్థులు జిల్లా నివాసులై ఉండి జూన్ 1, 2019 నుండి మే 31, 2020 మధ్య జన్మించి ఉండాలని, జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా మీ సేవ, మున్సిపల్ కార్పొరేషన్, తహశీల్దార్ ద్వారా జారీ చేయబడి ఉండాలని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తుతో పాటు కుల, ఆదాయ, జనన తేదీ, నివాస ధ్రువపత్రాలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు జత చేసి మే 29వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని, జూన్ 1వ తేదీన డ్రా పద్ధతిన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా షెడ్యూల్ అభివృద్ధి శాఖ కార్యాలయంలో పనివేళలలో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 14:**



2026-27 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద 1, 5 తరగతులలో ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. నాన్ రెసిడెన్షియల్ లో 1వ తరగతికి 91 సీట్లు, రెసిడెన్షియల్ లో 5వ తరగతికి 92 సీట్లు కేటాయించడం జరిగిందని, షెడ్యూల్డ్ కులాలకు చెందిన అభ్యర్థులు మే 16వ తేదీ నుండి జూన్ 6వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా తమ దరఖాస్తులను జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని రూమ్ నం.3 లోని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో అందించాలని, దరఖాస్తు ఫారములు కార్యాలయ పని వేళలలో పొందవచ్చని తెలిపారు. కుటుంబంలో ఒక అభ్యర్థికి మాత్రమే పథకం వర్తిస్తుందని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తుతో పాటు జనన ధ్రువీకరణ పత్రం (మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ బోర్డ్, మీ సేవ ద్వారా జారీ చేయబడినది), 1వ తరగతి విద్యార్థులు జూన్ 1, 2020 నుండి మే 31, 2021 మధ్య, 5వ తరగతి విద్యార్థులు 4వ తరగతి బోనఫైడ్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను సమర్పించాలని, మీ సేవ ద్వారా జారీ చేయబడిన కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు, 3 పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటోలు, పాఠశాల నుండి గత సంవత్సరం మార్కుల జాబితా నకలు ప్రతులు (5వ తరగతి వారికి), అన్ని నకలు ప్రతులపై గెజిటెడ్ అధికారి చే ధ్రువీకరణ సంతకం చేయించి సకాలంలో సమర్పించాలని తెలిపారు. జిల్లాలోని షెడ్యూల్డ్ కులముల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# వివాహ వేడుకలకు హాజరైన గద్వాల జిల్లా అక్షర కలం రిపోర్టర్ సిరిగిరి కృష్ణ, బిజే హెచ్ పి ఎస్ జాతీయ అధ్యక్షుడు కోడిగండి నరసింహ



**జోగులాంబ గద్వాల జిల్లా అక్షర కలం ప్రతినిధి**

ఈరోజు వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు మున్సిపాలిటీ 6వ వార్డ్ చెలిమిళ్ళ కాలనీలో జరిగిన భాగ్యలక్ష్మితో వివాహం మన్నెంకొండ , వివాహ వేడుకలలో బి జె హెచ్ పి హెచ్ జాతీయ అధ్యక్షుడు కోడిగంటి నరసింహ 6వ వార్డ్ కౌన్సిలర్ తాటికొండ కృష్ణ హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేసారు. వివాహ వేడుకలో సిరిగిరి వెంకటేష్, గానుగ లక్ష్మయ్య, పొన్నకంటి రాజు , బయల్పాటి పరుష , సిరిగిరి అంజి , సిరువాటి రాము, కుటుంబ సభ్యులు తో హాజరై నవవధులను తదితరులు పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# మొక్కజొన్న రైతులకు ఇబ్బందులు రానివ్వద్దు.

**జోగులాంబ గద్వాల జిల్లా అక్షర కలం ప్రతినిధి**



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మొక్కజొన్న కొనుగోలుపై గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యమును తరలించడానికి అవసరమైన లారీలను అందుబాటులో ఉంచాలన్నారు. గోదాముల కొరత లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆయా కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా నోడల్ అధికారులను నియమించినందున నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. హమాలీల కొరత లేకుండా చూడాలని, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి మొక్కజొన్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, ఆర్డీవో శ్రీనివాసరావు, మార్క్ఫెడ్ డిఎం చంద్రమౌళి, ఆర్టీవో టీవీ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 14:**



జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. గురువారం జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేయడానికి గోదాములుగా మార్చిన జైపూర్ మండలం రామారావుపేటలో గల సుముఖ డిఫాల్టర్ రైస్ మిల్లు, హాజీపూర్ మండలం నర్సింగాపూర్ లో గల రాజరాజేశ్వరి డిఫాల్టర్ రైస్ మిల్లులను కార్మిక శాఖ సహాయ కమిషనర్ క్రాంతి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు వరి ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల మేరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి కేటాయించిన రైస్ మిల్లులకు, గోదాములకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైస్ మిల్లులు, గోదాములకు తరలించబడిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని, అవసరమైతే హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఆధ్వర్యంలో హమాలీలను ఏర్పాటు చేయడం జరిగిందని, వరి ధాన్యం దిగుమతి త్వరితగతిన చేపట్టాలని తెలిపారు. రోజుకు కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేయాలని తెలిపారు. జిల్లాలో రైతులు ఇబ్బందులు పడకుండా వరి కొనుగోలు, దిగుమతి ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, కొనుగోలు చేసిన ధాన్యం రవాణా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 14:**





రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యంను కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని, ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలో హాజీపూర్, లక్షెట్టిపేట మండలాల తహశీల్దార్లు పుష్పలత, దిలీప్ కుమార్ లతో కలిసి రాజరాజేశ్వర రైస్ మిల్ ను సందర్శించి ప్రక్రియ పరిశీలించిన అనంతరం గాయత్రి రైస్ మిల్ లో ఏర్పాటు చేసిన గోదామును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి జిల్లాలో గుర్తించిన గోదాములలో నిల్వ చేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి ధాన్యం తప్పనిసరిగా నిబంధనల ప్రకారం శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం దెబ్బతినకుండా గోదాములలో నిల్వ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో లారీలు, హమాలీల కొరత, సమస్య లేకుండా ధాన్యం దిగుమతి త్వరగా పూర్తిచేసే విధంగా రైస్ మిల్లులు, లారీల యజమానులు, సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అనంతరం లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం, గోదామును దండేపల్లి మండల తహశీల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు, ధాన్యం తరలింపు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్ములమ్మ ఆలయ పరిసరాల్లో చెత్త ఉండొద్దు.

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

**జోగులంబ గద్వాల జిల్లా అక్షర కలం ప్రతినిధి**



జమ్ములమ్మ ఆలయ పరిసరాల్లో భారీగా చెత్త పేరుకుపోవడంతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ప్రత్యేక కార్యాచరణతో పరిశుభ్రతకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జమ్ములమ్మ ఆలయం వద్ద ఉన్న టెంట్ హౌస్ యజమానులు, సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జమ్ములమ్మ ఆలయానికి ప్రతి మంగళవారం వేలాదిగా భక్తులు తరలి వస్తుంటారని టెంట్లు అద్దెకు ఇచ్చి ఆదాయాన్ని పొందే యజమానులు అక్కడి పరిసరాల్లో పేరుకుపోయే చెత్తను తరలించేందుకు తమ వంతుగా సహకరించాలన్నారు. ఆలయ పరిసరాల్లో భక్తులు వాడేసిన విస్తర్లు, గ్లాసులు, తదితర వ్యర్థాలతో అపరిశుభ్రత కారణంగా రోగాలు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. సమీపంలోని జమ్ములమ్మ రిజర్వాయర్ లో కూడా గాలికి వ్యర్థాలు కలిసిపోయి నీరు కలుషితం అవుతుందన్నారు. కుక్కలు, పందులు పరిసరాల్లో తిరుగుతుండడంతో భక్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. టెంట్ హౌస్ యజమానులు ఒక కమిటీగా ఏర్పడి చెత్త తీసివేసేందుకు సిబ్బందిని నియమించుకోవాలని లేని పక్షంలో మున్సిపాలిటీకి రుసుములు చెల్లించాల్సిందిగా ఆదేశించారు. జమ్ములమ్మ ఆలయ పరిసరాలు శుభ్రంగా ఉండాలంటే ప్రత్యేక సిబ్బందిని నియమించి ఎప్పటికప్పుడు చెత్తను తీసివేయాలన్నారు. భక్తులు టెంట్ లను క్రమ పద్ధతిలో వేసుకునేలా ప్రత్యేక కార్యాచరణ అవసరమని అందుకు అనుగుణంగా సంబంధిత అధికారులు కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. జమ్ములమ్మ ఆలయానికి వచ్చే భక్తులు తమ వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేస్తుండడంతో ట్రాఫిక్ జామ్ సమస్యలు ఉత్పన్నవుతున్నాయని, సమస్యను అధిగమించడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. సిట్టింగ్ అనుమతులు లేని మద్యం దుకాణాల వద్ద ఎవరైనా మద్యపానం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అబ్కారి శాఖ అధికారికి సూచించారు. బెల్టు దుకాణాలు, కల్తీ కల్లు విక్రయాలపై కూడా నిఘా ఉంచాలన్నారు. జిల్లా కేంద్రంలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసే ఫ్లెక్సీలు, గోడపత్రికలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రహదారులు ఆక్రమించి ఏర్పాటు చేస్తున్న డబ్బాలను తొలగించాలని, జంక్షన్ లలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, శానిటరీ ఇన్స్పెక్టర్ మన్సూర్, గద్వాల గ్రామీణ ఎస్సై శ్రీకాంత్, ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నిజమైన వికలాంగుల లబ్ధిదారులకు బండ్ల పంపిణీ చేయండి

## తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల స్వేచ్ఛ అధ్యక్షుడు కెమ్మసారం అశోక్



తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ముత్తినేని వీరయ్య కి నమస్కరించి తెలియజేయునది. మీరు నిజమైన దివ్యాంగులకు బండ్ల పంపిణీ చేసిన వారిలో ఏ ఒక్క అర్హత కలిగిన వికలాంగుడు వికలాంగురాలు లేరు ఈ పై అధికారుల ఆదేశానుసారం రికమండేషన్ మీద బండ్ల పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టారు. ఎందుకంటే మీరు ఇచ్చే బండ్లల్లో ఏ ఒక్కరు కూడా వికలాంగులు లాగా కనిపించట్లేదు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగులకు పంపిణీ చేసి స్కూటీలు తప్పుదోవన పడుతున్నాయని నాకు తెలుసు ఎందుకంటే అందులో ఒకరు ఫ్లోర్ వర్కర్స్ లేరు ఒకరు కర్ర పట్టుకున్న వారు లేరు ఒకరు కూడా బీద వారు లేరు దయచేసి వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ఇకనైనా నిజమైన అర్హులైన దివ్యంగులను గుర్తించి వారికి మాత్రమే స్కూటీలు పంపిణీ చేయవలసిందిగా కోరుకుంటున్నాను.

# ధన్వాడ గ్రామ చెరువు నుంచి మరికల్ మండలానికి ఇటుక బట్టీలకు ఒండ్రు మట్టి తరలింపు

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,మే 14)**



ధన్వాడ గ్రామ చెరువు నుంచి అక్రమంగా ఒండ్రు మట్టి తరలిస్తున్న టిప్పర్లపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని మరికల్ మండల బీజేపీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ధన్వాడ గ్రామ చెరువు నుంచి మరికల్ మండల కేంద్రంలోని ఇటుక బట్టీలకు టిప్పర్ల ద్వారా అక్రమంగా ఒండ్రు మట్టి తరలిస్తున్నారు. ఈ అక్రమ తవ్వకాలు రైతు పొలాలకు వెయ్యకుండా ఇటుక బట్టీలకు టిప్పర్లతో తరలిస్తున్నారు. సొంత ప్రయోజనాలకు ఉండు మట్టి వాడుకుంటున్నారన బిజెపి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే 32 టిప్పర్లను సిల్చేయాలని కోరారు. సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

# వాషర్‌మెన్ కార్పొరేషన్ చైర్మన్ దాశరాజు అజయ్ కుమార్ పదవి స్వీకారం కార్యక్రమం ..శుభాకాంక్షలు తెలిపిన పూజల హరికృష్ణ

**అక్షర కలం సిద్దిపేట మే 14:**

ఈ రోజు హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని తన చాంబర్‌లో రాష్ట్ర స్టేట్ వాషర్‌మెన్ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవి స్వీకరించిన దాశరాజు అజయ్ కుమార్ ని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలు, వృత్తిదారులు, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. వాషర్‌మెన్ సమాజ అభివృద్ధి, ఆర్థిక బలోపేతం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గ్రామీణ స్థాయిలో మంచి ఫలితాలు ఇస్తాయని పేర్కొన్నారు. సామాజిక న్యాయం సాధించడంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. రాష్ట్రంలో వృత్తిదారుల అభ్యున్నతి కోసం కార్పొరేషన్ల ద్వారా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు బొమ్మల యాదగిరి, రాష్ట్ర మైనారిటీ నాయకులు కలిముద్దీన్ అహ్మద్, కాంగ్రెస్ నాయకులు ఎర్ర మహేందర్, బొమ్మల ప్రవీణ్, అశోక్ ప్రవీణ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# మరికల్ ఎస్సై రాములకు బీజేపీ మండల నాయకుల వినతి ;



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 14)

నారాయణపేట జిల్లా, ధన్వాడ గ్రామ చెరువు నుంచి అక్రమంగా ఒండ్రు మట్టి తరలిస్తున్న టిప్పర్లపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని మరికల్ మండల బీజేపీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ధన్వాడ గ్రామ చెరువు నుంచి మరికల్ మండల కేంద్రంలోని ఇటుక బట్టీలకు కొంతమంది టిప్పర్ల ద్వారా అక్రమంగా ఒండ్రు మట్టి తరలిస్తున్నారు. ఈ అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం తప్పకుండా పోతుంది. చెరువు పరిరక్షణకు కూడా భంగం కలుగుతోంది. కాబట్టి, ఈ టిప్పర్లను వెంటనే గుర్తించి, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినమ్రంగా కోరుతున్నాము. లేనియెడల, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

# అనుమతులు లేకుండా మద్యం దుకాణాల వద్ద సిట్టింగ్‌లు ;



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 14)

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని ఆత్మకూరు, మాధవరం వెళ్లే రహదారిపై మద్యం దుకాణాల వద్ద అనుమతులకు విరుద్ధంగా సిట్టింగ్‌లు, గుడిసెలు, చేప ఫ్రై గుడిసెలు విక్రయిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారుల అనుమతి లేకుండా ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఎక్సైజ్ అధికారులు ఇప్పటివరకు ఈ ప్రదేశాన్ని పరిశీలించకపోవడం, ఎట్టి చర్యలూ తీర్చలేదని పలు ప్రజాసంఘాల నాయకులు, స్థానికులు వాపోతున్నారు. మద్యం దుకాణాల సమయం ముగిసినా డబ్బాల వెనుక తడకలు వేసి సిట్టింగ్‌లు నడుపుతూ, మద్యం అందిస్తున్నారు. రోడ్లపై విచ్చలవిడిగా ఈ కేంద్రాలు ఏర్పడటంతో యువకులు మద్యం సేవించి ప్రమాదాలకు గురవుతున్నారు. జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు తక్షణమే ఆత్మకూరు రహదారిపై ఈ సిట్టింగ్‌లు, డబ్బాలపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు, యువకులు కోరుతున్నారు.

# ధన్వాడ జడ్.పి.హెచ్.ఎస్. బాలుర పాఠశాలకు డ్రాయింగ్ మాస్టర్ పోస్టు భర్తీ చేయాలి;





(అక్షర కలం ,నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 14)

నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్. బాయ్స్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న అనిల్ అనే విద్యార్థి చిన్నప్పటి నుంచి డ్రాయింగ్‌పై ఆకర్షణ కలిగి ఉన్నాడు. ప్రస్తుతం ఆ పాఠశాలలో డ్రాయింగ్ టీచర్ లేరు. అయినా, అక్కడి విద్యార్థులు డ్రాయింగ్‌పై ఆసక్తి చూపుతున్నారు. ధన్వాడ జడ్.పి.హెచ్.ఎస్. బిజ్వార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ మాస్టర్‌గా పనిచేస్తున్న అర్షద్‌ను అనిల్ సలహా తీసుకుంటూ, అవసరమైన మెటీరియల్‌ను కూడా అందుకుంటున్నాడు. విద్యాశాఖ అధికారులు స్పందించి, ధన్వాడ జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలకు డ్రాయింగ్ పోస్టును భర్తీ చేయాలని విద్యా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# చండూరు డిగ్రీ కళాశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్

## విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రుల పర్యవేక్షణే కీలకం: ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్ శ్యామ్

అక్షరకలం, చండూరు

చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాల సందర్భంగా గురువారం ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్ శ్యామ్ ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చదువు, హాజరు, క్రమశిక్షణపై అధ్యాపకులు తల్లిదండ్రులతో చర్చించడంతో పాటు కళాశాలలోని ల్యాబ్‌లు, గ్రంథాలయ వసతులను వారికి వివరించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడాలంటే అధ్యాపకులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని, పిల్లల చదువుపై నిరంతరం నిఘా ఉంచాలని ప్రిన్సిపాల్ సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం విద్యార్థుల పురోగతికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్న ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు బాల సైదులు, జ్యోతి, పద్మజ, ప్రమీల, సునీత, సంధ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకం....

## - భారత ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్....

మెదక్/ కొల్చారంమే14(అక్షరకలం):-

ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకమని భారత ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ అన్నారు. గురువారం ఎంపిక చేసిన రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి ఎన్నికకు ముందు ఎన్నికల జాబితాలను నవీకరించవలసిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి భారత పౌరుడు, 18 సంవత్సరాలు నిండిన వారు, ఆయా నియోజకవర్గంలో సాధారణ నివాసితులు, చట్టపరంగా అనర్హులు కాని వారు ఓటరుగా నమోదు కావచ్చని తెలిపారు. యువ ఓటర్ల నమోదు, మహిళల భాగస్వామ్యం, దివ్యాంగులకు సౌకర్యాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఇంటింటి సర్వేలు, పోలింగ్ స్థాయి అధికారుల పని తీరు, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, సవరణ ప్రక్రియలను ఖచ్చితత్వంతో నిర్వహించాలని ఆదేశించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ నిర్ణీత కాలపట్టికలో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, దేశ వ్యాప్తంగా గతంలో కూడా పలు మార్లు ప్రత్యేక సవరణ కార్యక్రమాలు విజయవంతంగా



నిర్వహించినట్లు తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఏ ఒక్క అర్హులైన పౌరుడు ఓటు హక్కు కోల్పోకుండా, అనర్హులు జాబితాలోకి చేరకుండా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని, అక్టోబర్ 27, 2025 నాటికి ఉన్న ఓటర్లందరికీ పాక్షికంగా పూరించిన ఎన్యూమరేషన్ ఫారమ్‌లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఫారమ్‌ల సేకరణ కోసం బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని కనీసం 3 సార్లు సందర్శించేలా చూడాలని, ఎన్యూమరేషన్ ఫారమ్ అందజేసిన ఓటర్లందరినీ ముసాయిదా జాబితాలో చేర్చడం జరుగుతుందని, విచారణ లేకుండా ఏ ఓటరు పేరును జాబితా నుండి తొలగించకూడదని తెలిపారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేపట్టడం జరుగుతుందని, ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1 వేయి 200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. హై-రైజ్ బిల్డింగ్‌లు, మురికివాడలలో కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా, ఒక కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి వారికి ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరడం జరిగిందని, ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించిన తర్వాత అట్టి జాబితాను వెబ్‌సైట్‌లో, స్థానిక కార్యాలయాలలో అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో పేర్ల చేర్పులు, తొలగింపుల కోసం ఫారమ్ 6, 7, 8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తుదారులకు తగిన విచారణ ద్వారా వారి అర్హతను ధృవీకరించిన అనంతరం తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తుది జాబితా ప్రచురణ తర్వాత ఎవరైనా అసంతృప్తిగా ఉంటే జిల్లా మేజిస్ట్రేట్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లను సమకూర్చడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియను నిర్వహించడంజరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్దికోసం కావాలనే నన్ను దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు..

## చలిగల్ లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు చిత్త శుద్ధితో పనిచేస్తున్నా

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

రాయికల్ మే 15 (అక్షర కలం):

జగిత్యాల నియోజకవర్గానికి కేటాయించిన కేంద్రీయ విద్యాలయాన్ని చలిగల్ లో ఏర్పాటు చేయడం కోసం తాను చిత్త శుద్ధితో పనిచేస్తున్నట్లు జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణ ప్రెస్ క్లబ్ లో గురువారం ఎమ్మెల్యే విలేకరుల సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చలిగల్ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ క్యాంప్లెక్స్ , కేంద్రీయ విద్యాలయం, స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కు నావంతుగా ప్రయత్నం చేస్తునాన్నని, ఇరిగేషన్ శాఖ మంత్రి త్వరలో స్థలం కేటాయిస్తారని ఆశిస్తున్నానని అన్నారు. రాజకీయ లబ్దికోసం కావాలనే నన్ను దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎంపి అరవింద్ ఒక్కసారైనా ఇరిగేషన్ శాఖ మంత్రి తో స్థలం విషయంలో మాట్లాడారా? పేద మధ్య తరగతి పిల్లలకు ఉపయోగపడే నవోదయ పాఠశాలను కోరుట్ల కు మంజూరు చేశారన్నారు. గతంలో ఎంపీ అరవింద్ తో కలిసి డిల్లీలో కేంద్ర మంత్రులను కలిసిన జగిత్యాలకు నిధుల మంజూరులో శూన్యం అన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని పలుమార్లు కలిసి వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగిందనీ,వారి కార్యదర్శులతో నిత్యం మాట్లాడుతున్నానని ఎమ్మెల్యే అన్నారు. జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సైతం చలిగల్ లో విద్యాసంస్థల ఏర్పాటుకు పూర్తి సానుకూలంగా ఉన్నారన్నారు. కేంద్రీయ విద్యాలయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు అడ్మిషన్లు వచ్చిన తర్వాతనే ఇతరులకు కేటాయిస్తారని ఎమ్మెల్యే గుర్తుకు చేశారు. జగిత్యాల అభివృద్ధికి రాజకీయాలతో ముడి పెట్టవద్దన్నారు. విద్యార్థుల చదువులతో రాజకీయ లబ్ది పొందవద్దని, ఎన్నికల వరకే రాజకీయం అని అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. జగిత్యాల మండలం చల్గల్ కేంద్రీయ విద్యాలయానికి స్థలం విషయంలో ఎంపీ ఇరిగేషన్ శాఖ మంత్రి తో వారికున్న సత్సంబంధాలతో మాట్లాడవచ్చు కదా అని ఎమ్మెల్యే ఆరోపించారు. చల్గల్ లో ఎంపీ అరవింద్ కి మద్దతుగా ఉన్న రైతులే అక్కడ కేంద్రీయ విద్యాలయం వద్దని నిరసన చేశారు గుర్తు చేశారు. కేంద్రీయ విద్యాలయం విషయంలో ఎంపీ అరవింద్ నన్ను కావాలని దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు ,ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి పాక్స్ చైర్మన్ ధీటి రాజి రెడ్డి, ఏనుగు మల్లారెడ్డి,గనే రాజీ రెడ్డి, కోల శ్రీనివాస్ , రవీందర్ రావు,బెజ్జంకి మోహన్ రైతులు పాల్గొన్నారు

# ఉపాధి పనుల్లో అలసత్వం సహించం

## రైతులకు ఇబ్బందులు కలిగితే అధికారులే బాధ్యులు

## కొమిరెడ్డిపల్లిలో ఉపాధి హామీ పనులు, ధాన్యం కొనుగోలు కేంద్రంపై ఎంపీడీవో మంజుల ఆకస్మిక తనిఖీలు

గండీడ్, మే 14 (అక్షరకలం):



గ్రామీణ ప్రాంతాల్లో అమలవుతున్న ఉపాధి హామీ పనులు ప్రజలకు ఉపయోగపడేలా, పూర్తి పారదర్శకతతో కొనసాగాలని ఎంపీడీవో మంజుల స్పష్టం చేశారు. పనుల్లో నిర్లక్ష్యం, రైతులకు ఇబ్బందులు, కూలీలకు అసౌకర్యాలు తలెత్తితే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గండీడ్ మండలంలోని కొమిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ దొంగల సుజాతతో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా పరిశీలించారు. పనుల వద్దకు వెళ్లిన ఎంపీడీవో మంజుల కూలీలతో నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాజరు నమోదు, మస్టర్ నిర్వహణ, పనుల నాణ్యత, పనుల పురోగతి తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. పనులు కేవలం రికార్డులకే పరిమితం కాకుండా గ్రామానికి శాశ్వత ప్రయోజనం చేకూరేలా ఉండాలని సూచించారు. గ్రామాల్లో చెరువుల అభివృద్ధి, రోడ్ల మరమ్మతులు, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కూలీలకు తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని సూచించిన ఎంపీడీవో, ఉపాధి హామీ పనులకు వచ్చే మహిళా కూలీలకు ప్రత్యేక సౌకర్యాలు ఉండేలా చూడాలని పేర్కొన్నారు. వేతనాల చెల్లింపుల్లో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని, కార్మికుల హక్కులను కాలరాయడం సహించబోమని హెచ్చరించారు. పనుల్లో ఎలాంటి అవకతవకలు, నాణ్యత లోపాలు బయటపడినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలోని



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో మంజుల, సర్పంచ్ దొంగల సుజాత కలిసి సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు కల్పిస్తున్న సదుపాయాలు, ధాన్యం తూకం విధానం, నాణ్యత పరీక్షలు, గన్నీ సంచుల లభ్యత, హమాలీల సేవలపై ఆరా తీశారు. రైతులు రోజుల తరబడి కేంద్రాల వద్ద వేచి ఉండే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ రాకూడదని అధికారులకు స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత తప్పనిసరిగా ఉండాలని, రైతుల కష్టాన్ని దృష్టిలో పెట్టుకొని వేగంగా కొనుగోళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. తూకంలో మోసాలు, చెల్లింపుల ఆలస్యం, మధ్యవర్తుల జోక్యం వంటి అంశాలు బయటపడితే సహించబోమని హెచ్చరించారు. రైతులు తీసుకొచ్చిన ప్రతి గింజకు న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, విశ్రాంతి షెడ్లు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు ఇబ్బందులు పడకుండా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొంగల సుజాత, గ్రామ కార్యదర్శి రాంచందర్, ఉపసర్పంచ్ జంగల్ల భీమయ్య, అశోక్ గౌడ్ కుర్మయ్య గొల్ల వెంకటయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చింతకుంటలో రైతులకు శాస్త్ర సలహాలు: నేల ఆరోగ్యం, ఆదాయం పెంపు మార్గాలు!



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,మే 14)

మరికల్ మండలం పెద్ద చింతకుంటలో ఈరోజు (14-05-2026) "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం ఘనంగా జరిగింది. వ్యవసాయ శాఖ అధికారులు, ప్రొఫెసర్లు రైతులకు కీలక సూచనలు ఇచ్చారు:పంటల రక్షణ ఢ నేల సారం: మట్టిపరీక్షలు చేసి యూరియా వంటి ఎరువులు సరైన మోతాదులో వాడండి. అధికం వాడకండి -- నేల దెబ్బతింటుంది!ప్రత్యామ్నాయ ఎరువులు: పచ్చి పంటలు, పశువుల ఎరువు వాడి నేలను మెరుగుపరచండి.విత్తనాలు: ధృవీకృత సంస్థల నుంచి కొని రసీదులు దాచుకోండి.పంట దుమ్ములు: కాల్చకుండా వర్మీ కంపోస్టు, పుట్టగొడుగుల సాగు చేసి అదన ఆదాయం పొందండి.ఇతర అవకాశాలు: వ్యవసాయ అనుబంధ ఉపాధులు, పంట ఆరోగ్య పరిరక్షణ టిప్స్.పాల్గొన్నవారు: మండల వ్యవసాయ అధికారి షేక్ మొయిజుర్ రెహమాన్, ఎఇఒ వహీదా బేగం, డా. ఎం. మాధవి, కళాశాల విద్యార్థులు, గ్రామ నాయకులు, రైతులు. రైతులు ఈ సలహాలు అమలు చేస్తే పంటలు మెరుగ్గా, ఆదాయం ఎక్కువగా ఉంటుంది.

## పసుపుల గ్రామంలో వీధిలైట్ల సమస్యకు సర్పంచ్ తక్షణ స్పందన ;

-గ్రామ సర్పంచును అభినందించిన కాలనీవాసులు ;



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 14)

మరికల్ మండలం పసుపుల గ్రామం ఎస్సి కాలనీలో గత రెండు రోజులుగా కొన్ని వీధిలైట్లు పనిచేయకపోవడంతో కాలనీవాసులు ఇబ్బంది పడ్డారు. విషయం తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ నర్మదా రవి గౌడ్ స్పందించి, వెంటనే చర్యలు తీసుకుని లైట్లను ఏర్పాటు చేశారు.కాలనీలో చీకటి కారణంగా రాత్రి సమయంలో నడక, పిల్లల భద్రతలో ఇబ్బందులు ఎదుర్కొన్న వాసులు, సర్పంచ్ త్వరిత చర్యలకు సంతోషం వ్యక్తం చేశారు. తక్షణ స్పందనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు.

## రైతులు పండించిన ప్రతి గింజలను ప్రభుత్వం కొంటుంది

వడ్ల కొనుగోలు సెంటర్ లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలిగించద్దు

నీడ, తాగు నీటి సదపాయం కల్పించాలి

ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్

అక్షర కలం సిద్దిపేట మే 14:

ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు వివేక్ వెంకట స్వామి ఆదేశాల మేరకు ఈ రోజు చిన్నకోడూరు మండలం ఎల్లయ్య పల్లీ వడ్ల కొనుగోలు సెంటర్ ను ఏఎంసి చైర్మన్



మీసం మహేందర్ యాదవ్ సందర్శించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కొనుగోలు సెంటర్లో రైతులకు ఎలాంటి ఆసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని వేసవి కాలం కాబట్టి ఎండలు ఎక్కువగా వున్నా నేపథ్యం లో రైతులకు, హమీలిలకు చల్లని తాగునీరు అందించి, నీడ సదుపాయం కల్పించాలన్నారు అంతేకాకుండా ఎండిన ధన్యన్ని తూర్పర పట్టగానే బస్త 41 న్నెర తూకం వేసి వెంటనే లారీలల్లో లోడు చేసి మిల్లుకు తరలించాలన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సారి బస్తాలు కుట్టడానికి సుతిల్ కూడా ప్రభుత్వమే ఇస్తుందన్నారు. తూకం వేసిన బస్తలకు సీరియల్ నెంబర్ లు వేసే క్రమంలో చదువు రాని రైతులను ఇబ్బంది పెట్టొద్దని సెంటర్ నడిపే ఇంచార్జ్ లే నెంబర్లు వేయాలని సంబందిత అధికారులను అదేశించారు.ఈ కార్యక్రమం లో ఆత్మ కమిటీ డైరెక్టర్ ఉడుతా ప్రశాంత్, సి ఎ గంగ, వి వో లీడర్ మాసం లక్ష్మి రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

## మక్తల్ మరియు ఉట్కూర్ మండలాల్లో "హైమాస్ లైట్స్" ప్రారంభించిన బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి .

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 14)



ఆత్మకూరులో నూతనంగా ప్రతిష్టించిన శ్రీ పెద్దమ్మ తల్లిలి విగ్రహాప్రతిష్ట కార్యక్రమం లో భాగంగా పెద్దమ్మ తల్లి ఆలయానికి వచ్చిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి శ్రీ భువనేశ్వరి పీఠాధీశ్వరులు శ్రీ శ్రీ శ్రీ కమలానంద భారతి స్వామీజీ గారి సమక్షములో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందడం జరిగింది.అనంతరం అమరచింత, నర్వ, మక్తల్, మాగనూర్, కృష్ణ మరియు ఉట్కూర్ మండలాల్లో జరిగిన వివిధ శుభకార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్‌కు అభివృద్ధి జోరు

### పర్యాటకం--మౌలిక వసతుల అభివృద్ధికి కోట్ల నిధులు

### పిల్లలమర్రిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్. మే 14.(అక్షర కలం) ;

మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. జిల్లాలో పర్యాటక, ఆధ్యాత్మిక మరియు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ





ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గురువారం మహబూబ్‌నగర్ నగరంలోని పిల్లలమర్రిలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు భారీగా నిధులు మంజూరైనట్లు తెలిపారు. జిల్లాలోని పర్యాటక ప్రదేశాల అభివృద్ధి కోసం సుమారు రూ.5 కోట్ల నిధులు కేటాయించగా, అందులో భాగంగా రూ.2.5 కోట్ల వ్యయంతో పలు పనులకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు.

**మయూరి పార్క్‌కు కొత్త రూపు**

మయూరి పార్క్‌ను రాష్ట్ర స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ట్రెక్కింగ్ ట్రైల్స్, వ్యూ పాయింట్లు, పర్యాటకుల కోసం తాత్కాలిక కాటేజీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అటవీ ప్రాంత పరిమితులను దృష్టిలో ఉంచుకుని అన్ని పనులు పర్యావరణానికి అనుగుణంగా చేపడతామని చెప్పారు.

**ఆధ్యాత్మిక కేంద్రాలకు టూరిజం సర్క్యూట్**

కురుమూర్తి దేవస్థానం, మన్నెంకొండ, పిల్లలమర్రి వంటి ప్రధాన ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలను అనుసంధానిస్తూ ప్రత్యేక టూరిజం సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

**కృష్ణ పుష్కరాల దృష్ట్యా ప్రత్యేక చర్యలు**

వచ్చే ఏడాది నిర్వహించనున్న కృష్ణ పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని పురాతన దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విశ్రాంతి సదుపాయాలు వంటి అన్ని మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి సుమారు 150 అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సిద్ధం చేసి ముఖ్యమంత్రికి సమర్పించినట్లు వెల్లడించారు. మహబూబ్‌నగర్ అభివృద్ధి విషయంలో ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా కార్యరూపంలో అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో ఉన్న లోటుపాట్లను



సరిదిద్దుతూ జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు దేప్లీ మేఘ్యానాయక్, ప్రశాంత్, రమేష్ రెడ్డి, తిరుమల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకం ఫలితం -- పేదల కలల సాకారం

దేవులపల్లి యాదగిరి, నంగునూరు మార్కెట్ కమిటీ చైర్మన్

అక్షర కలం సిద్దిపేట మే 14:



తెలంగాణ ప్రజల కనులల్లో ఆనందం, ధైర్యం నింపాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం గ్రామ స్థాయిలో మంచి ఫలితాలు ఇస్తోంది. ఈ పథకం కింద గత 10 సంవత్సరాల్లో గ్రామాల్లో ఎన్నడూ లేని విధంగా పేదల కోసం నూతన గృహ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన పుట్ట లావణ్య--వెంకటేష్ దంపతులు తమ నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకుని, ఈరోజు గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నంగునూరు మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై, గ్రామ సర్పంచ్ బల్ల మల్లేశం తో కలిసి గృహప్రవేశాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ పథకం ద్వారా అనేక కుటుంబాలు కొత్తజీవితాన్నిప్రారంభిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ గ్రామీణాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. అలాగే నిర్మాణ దశలో ఉన్న మరిన్ని ఇందిరమ్మ ఇళ్లను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బల్ల మల్లేష్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య,ఉప సర్పంచ్ ఘనపురం రమేష్ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాగుల కృష్ణ, నాగరాజు పల్లి మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య, సందేబోయిన తిరుపతి,తుపాకుల శ్రీనివాస్, పాకాల భాస్కర్, ఎండీ ఈజాజోద్దీన్,వార్డు సభ్యులు ఉడుత రమేష్ , బండి మల్లేష్, గుండెల్లి నర్సింలు, రమణ రెడ్డి, ఎపాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ల సాధనకు జన సమితి పోరుబాట

హైదరాబాద్ : మే 14, ( అక్షర కలం న్యూస్ ):

తెలంగాణ జన సమితి ముషీరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో ముషీరాబాద్ ఎమ్మార్వో వినతిపత్రం సమర్పించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం నరసయ్య మాట్లాడుతూ ముషీరాబాద్ మండల పరిధిలో అర్హులైన లబ్ధిదారుల జాబితా ఇవ్వగలరు కోరారు కోరారు. గతంలో అలాట్మెంట్ చేసిన వారికి పట్టాలు ఇచ్చారు గాని పొజిషన్ ఇవ్వలేదని వారి జాబితా కూడా ఇవ్వగలరని విజ్ఞప్తి చేశారు. ఈ నెలలో తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కోసం



ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నరసయ్య వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి గాంధీ నగర్ డివిజన్ అధ్యక్షుడు గుండెల్లి రవీందర్ యాదవ్ కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు అధ్యక్షుడు అజయ్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటయ్య, నగర ఉపాధ్యక్షుడు జైపాల్ రెడ్డి నాయకులు సత్యనారాయణ, ప్రభాకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

## బడికి పిలుద్దాం.. భవిష్యత్తు తీర్చిదిద్దాం..మెగా పీటీఏమ్ కార్యక్రమం ;

– పేట: జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం. గోవిందరాజు ;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 14)



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్‌లో మెగా పీటీఏమ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు మాట్లాడుతూ, పాఠశాలలో 99 శాతం ఉత్తీరణ సాధించినందుకు గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తెచ్చినందుకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యా ప్రాముఖ్యత, ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, విద్యాభివృద్ధి కార్యక్రమాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. ప్రతి ఉపాధ్యాయుడు బడిబయటి పిల్లలను బడిలో చేర్పించాలని, పదో తరగతి టాపర్లకు శాలువలతో సన్మానం చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలల కంటే అన్ని వసతులు ఏర్పాటు చేశామని, వాటిని విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం, రాగి జావా, ఉచిత పుస్తకాలు, రాతపు పుస్తకాలు, సంవత్సరానికి రెండు దుస్తుల పంపిణీ జరుగుతున్నాయని తెలిపారు.గ్రామ సర్పంచ్ సంగీత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ, 99 శాతం ఉత్తీరణతో పాఠశాల, గ్రామానికి వచ్చిన మంచి పేరుపై అభినందాలు తెలిపారు. విద్యార్థులకు శాలువలతో సన్మానం చేశారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని, పాఠశాల సౌకర్యాల ఏర్పాటుకు తమవంత ముందుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు, బడిబాట ర్యాలీ నిర్వహించారు.పాల్గొన్నవారు: సీఎంఓ రాజేంద్రకుమార్, మధ్యాహ్న భోజన ఇన్‌చార్జ్ అధికారి యాదయ్య శెట్టి, ఉపసర్పంచ్ లక్ష్మణ్, యువ నాయకులు రవీందర్ రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మణెమ్మ.ఉపాధ్యాయులు: మధుసూదన్, భాను ప్రకాష్, లక్ష్మణ్, నరసింహ, నర్సింగ్, ప్రతాప్, మంగళ, శశిరేఖ, నిర్మల, శ్రీదేవి, శిరీష, పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష లిక్ పై సిబిఐ ద్వారా దర్యాప్తు జరిపించాలి.....

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 15)



నీట్ పరీక్ష లీక్ పై సిబిఐ ద్వారా విచారణ చేపట్టాలని నారాయణపేట జిల్లా ఎంఎస్ యూ ఐ నాయకులు అన్వర్ సదాత్ అన్నారు. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఎన్ ఎస్ యు ఐ స్టేట్ ప్రెసిడెంట యాదవెల్లి వెంకట స్వామి పిలుపుమేరకు, మరియు నారాయణపేట జిల్లా డీసీసీ ప్రెసిడెంట్ మరియు నారాయణపేట ఎమ్మెల్యే చిట్టం పర్ణిక రెడ్డి గారి పిలుపుమేరకు .....ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఒకే కలతో నీట్ పరీక్ష రాస్తారు డాక్టర్లు కావాలనే ఆశతో.తల్లిదండ్రులు తమ జీవిత పొదుపులు ఖర్చు చేస్తారు, అప్పులు చేస్తారు, ఎన్నో త్యాగాలు చేస్తారు --- తమ పిల్లల భవిష్యత్తు కోసం.కానీ కష్టపడి చదివిన విద్యార్థులకు పరీక్ష పేపర్ ముందుగానే లీక్ అయిందని తెలిసినప్పుడు, కేవలం ఒక పరీక్ష మాత్రమే కాదు --- వారి నమ్మకం, ఆత్మవిశ్వాసం, భవిష్యత్తు మొత్తం దెబ్బతింటుంది.2015లో , ఏ ఐ పి ఎం టి 2024లో నీట్ , ఇప్పుడు 2026లో మళ్లీ నీట్ పేపర్ లీక్ కావడం దేశ విద్యా వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనం.22 లక్షలకుపైగా విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో ఉన్నా, కేంద్ర ప్రభుత్వం మాత్రం మౌనంగా ఉంది.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955